
సాక్షి 24|7
వరంగల్ రూరల్
శనివారం 6-1-2018

మూడో కన్ను..
- మేడారంలో 300 సీసీ కెమెరాల ఏర్పాటు
- జాతరలో అడుగడుగునా నిఘా
- భక్తుల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

- 9లో▸





గత ఏడాది ఆగస్టు 4న పరకాల మండలం నార్లాపూర్ శివారులో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం లక్ష్యం నీరుగారుతోంది. జిల్లాలో రికార్డు స్థాయిలో మొక్కలు నాటినట్లు చెబుతున్న యంత్రాంగం.. వాటిని కాపాడడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలుస్తోంది. నాటిన చాలా చోట్ల మొక్కలు రక్షణ లేక పశువుల పాలవుతున్నాయి. మరికొన్ని ఎండిపోయి పచ్చదనం మచ్చుకైనా కనిపంచకుండా పోయింది. వేలాది మొక్కలు నాటకుండానే వదిలేశారు.

పచ్చదనం జాడేది..!

నీరుగారుతున్న హరితహారం లక్ష్యం
- కాగితాలపైనే మొక్కల వివరాలు
- పట్టించుకునే వారులేక ఎండిపోతున్న పరిస్థితి
- కొన్ని చోట్ల నాటకుండానే వదిలి వేసిన వైనం
- రూ.కోట్లాది ప్రజాధనం దుర్వినియోగం

సాక్షి, వరంగల్ రూరల్:

వాతావరణ సమతుల్యతను కాపాడడం కోసం రాష్ట్రం ప్రభుత్వం విస్తారంగా మొక్కల పెంచాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజవంతంగా నిర్వహిస్తోంది. లక్ష్యం మంచిదే అయినప్పటికీ ఈ పథకాన్ని పట్టించుకునే నాథుడు లేక పచ్చదనం కన్పించడం లేదు. మూడు విడతల్లో చేపట్టిన హరిత హారం మొక్కల్లో ఎక్కువగా ఎండిపోయాయి. కాగితాలపై ఉన్న మొక్కల లెక్కలు.. క్షేత్రస్థాయిలో మాత్రం జీవించిన వాటి సంఖ్యలో వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తోంది.

లక్ష్యం ఘనం.. నేరవేరింది శూన్యం..
జిల్లా వ్యాప్తంగా 15 మండలాల పరిధిలో హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2017–18 సంవత్సరంలో జిల్లాకు 1.10కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం

- మిగతా 2లో▸

మరుగుదొడ్లు నిర్మించాల్సిందే..

- రెండు వారాల్లో పూర్తి చేయాలి
- లేదంటే కరెంట్, పింఛన్, రేషన్ కట్
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ అమ్రపాలి



మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

చెన్నారావుపేట(నర్సంపేట): మహిళల ఆత్మగౌరవం కోసం ప్రతీ ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిందేనని కలెక్టర్ అమ్రపాలి అన్నారు. లేదంటే కరెంట్, పింఛన్, రేషన్ కట్ చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ మిషన్ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయి.. ఎప్పటివరకు పూర్తి చేస్తారు.. ఎంతమంది తాపీ మేస్త్రీలు ఉన్నారో వారి వివరాలు ఎంపీడీఓకు అందించాలన్నారు. నిర్మాణాలు ఆలస్యం కావడానికి ప్రజలు పలు కారణా లు చేబుతున్నారని సర్పంచ్‌లు వివరించారు. 'మూడు సంవత్సరాలుగా బతిమిలాడారు.. ఇక నుంచే బతిమిలాడం మానుకోవాలి.. పూర్తి బాధ్యతలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తీసుకుని అందుబాటులో ఉన్న సిబ్బందితో 10 ఇళ్లకు ఒక గ్రూపు చొప్పున వేసుకుని నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. వినకపోతే కరెంట్, పింఛన్, రేషన్‌తోపాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక లావాదేవీలు నిలిపివేయాలని స్పష్టం చేశారు. అప్పటికీ వినకపోతే గ్రామంలో బహిర్భూమికి వెళ్లకుండా నిషేంధించాల ని, అయినా ఫలితం లేకుంటే కేసులు నమోదు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈనెల 31 వరకు నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. 20 గ్రామాలలో ఇప్పటికే ఉప్పరపల్లి, పాత మగ్దుంపురం, అక్కల్‌చెడ, మగ్దుంపురం, తిమ్మరాయనిపహాడ్, జీజీఆర్‌పల్లి గ్రామాలు ఓడీఎఫ్‌గా ఎంపికయ్యాయని అధికారులు తెలుపగా అందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీడబ్ల్యూఓ స్వర్ణలత, తహసీల్దార్ సుభాషిణి, ఎస్సై కూచిపూడి జగదీష్, ఐసీడీఎస్ సీడీపీఓ పద్మ, ఎంపీపీ జక్క అశోక్, జెడ్పీటీసీ సభ్యుడు రాంరెడ్డి, డాక్టర్ విరీన్, ఏసీడీపీఓ విద్య, ఏపీఓ జాకబ్, ఏపీఎం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



రైతుల కష్టాలు తీర్చేందుకే నిరంతర విద్యుత్

- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు
- బంగారు తెలంగాణ సాధన దిశగా అడుగులు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- వివరాలు 16లో▸



మిషన్-4కు నిధులు

- 235 చెరువులకు మరమ్మతు పనులు
- రూ.84.34 కోట్ల కేటాయింపు
- టెండర్ల ప్రక్రియ ప్రారంభించిన అధికారులు

- వివరాలు 2లో▸

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ఉద్యమకారులను ఆదుకోవాలి

ఉద్యమ కారుల జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్ సునీల్



జయశంకర్ జంక్షన్ వద్ద నినాదాలు చేస్తున్న తెలంగాణ ఉద్యమ కారులు

ఆత్మకూరు(పరకాల): తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమ కారుల జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్ సందెల సునీల్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ నగరం గొర్రెకుంట క్రాస్ రోడ్డులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద సమావేశమై జిల్లా అడ్హక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కోకన్వీనర్లుగా చింతం సదానందం(మొగిలిచర్ల), పెండ్లి కుమారస్వామి(సంగెం), పోలెపాక ఆరోగ్యం(ధామెర), బొమ్మ కుమార్(పరకాల), అంకతి రవి(ఆత్మకూరు), మిద్దెపాక విజయ్(గొర్రెకుంట), 25 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

9న జిల్లా స్థాయి షటిల్ పోటీలు

నెక్కొండ(నర్సంపేట): నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ హైస్కూల్ గ్రౌండ్లో ఈనెల 9న ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యూత్ స్పోర్ట్స్ ఆర్గనైజర్ పైండ్ల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు సింగిల్స్‌కు రూ.100, డబుల్స్‌కు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంట్రీల వివరాలకు 97040 01926, 90523 32042 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

టీఎన్జీఓస్ జిల్లా సిటీ అధ్యక్షుడిగా సురేష్



ఆత్మకూరు(పరకాల): టీఎన్జీవోస్ వరంగల్ రూరల్ జిల్లా సిటీ కమిటీ అధ్యక్షుడిగా పశుసంవర్ధకశాఖ ఉద్యోగి బింగి సురేశ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హన్మకొండలోని టీఎన్జీవోస్ భవన్‌లో ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా బీ.కీర్తికుమార్‌రెడ్డి(రెవెన్యూశాఖ), ఉపాధ్యక్షులుగా బి.రామకృష్ణ(పంచాయతీరాజ్), సంయుక్త కార్యదర్శిగా పద్మ(విద్యాశాఖ), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.రాజేశ్(ఆర్అండ్బి), కోశాధికారిగా ఎ.రమేశ్(మెడికల్) ఎన్నికైనట్లు రూరల్ అధ్యక్షుడు రాంకిషన్ తెలిపారు.

టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయమే 'డెమోక్రటిక్ ఫ్రంట్'

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.వెంకట్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

పరకాల: తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపంగా.. సామాజిక న్యాయం ఎజెండాతో ఈనెల 25 బహుజన వామపక్ష డెమోక్రటిక్ ఫ్రంట్ ఆవిర్భవిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.వెంకట్ వెల్లడించారు. టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగి 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పోటీచేస్తామని చెప్పారు. శుక్రవారం పరకాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల బలిదానాల ద్వారా సాధించుకున్న రాష్ట్రంలో కుటుంబ పరిపాలన కొనసాగుతోందన్నారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ అవలంబించిన విధానాలనే టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైన కేసీఆర్ సర్కార్ గద్దె దిగాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. వివాదాస్పద నోటిఫికేషన్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాటకం ఆడుతోందని, ఉద్యోగ నియామకాలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ

రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ రూరల్ జిల్లా అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అసలు జిల్లా గెజిట్‌లో ఉందా..లేదా అనే విషయం స్పష్ట చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం కూడా లేకపోగా .. ఉన్న కలెక్టర్‌ను వేరే జిల్లాకు బదిలీ చేసి అర్బన్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించడంలో అంతర్యమేమిటో స్పష్టం చేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి క్యాంప్ ఆఫీస్‌పై ఉన్న చిత్తశుద్ధి ఆర్డీఓ కార్యాలయం తీసుకరావడంలో లేదన్నారు.

ఫిబ్రవరి 5 నుంచి జిల్లా మహాసభలు

సీపీఎం జిల్లా మహాసభలను ఫిబ్రవరి 5 నుంచి పరకాలలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, జూలకంటి రంగారెడ్డి, వామపక్ష పార్టీలకు చెందిన కీలమైన నాయకులతోపాటు మేధావులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, జిల్లా నాయకులు సీహెచ్ రంగయ్య, మండల కార్యదర్శి నక్క చిరంజీవి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

'బయటకు' వెళ్తే కేసులు తప్పవు



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ అమ్రపాలి

ఖానాపురం(నర్సంపేట): మరుగుదొడ్లు నిర్మించుకోకుండా ఆరుబయట బహిర్భూమికి వెళ్తే కేసులు తప్పవని కలెక్టర్ అమ్రపాలి హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఓడీఎఫ్‌పై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మొదటి విడతలో ఓడీఎఫ్‌గా ప్రకటించుకున్న రంగాపురం, కొత్తూరు గ్రామాల సర్పంచ్‌లు తక్కళ్లపల్లి బాబురావు, జెరిపోతుల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. అనంతరం గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. ధర్మరావుపేటలో మరుగుదొడ్ల నిర్మాణంపై వివరాలు అడగ్గా పంచాయతీ కార్యదర్శి గోవిందరాజులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారంలోగా వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టాలని, లేదంటే విధుల నుంచి తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు పలువురు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. సమావేశంలో డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ రవీందర్‌రావు, జెడ్పీటీసీ జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ మర్కాల రజినీ, ఎంపీడీఓ శంకరి, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇబ్బందులెదురైతే పోలీసుల సహకారం తీసుకోండి..

వరంగల్ రూరల్: గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించకున్నా, ఘర్షణలు, వివాదాలు తలెత్తినా పోలీసుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ అమ్రపాలి అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోని వారికి పెన్షన్, విద్యుత్, తాగునీరు, రేషన్ బియ్యం పంపిణీ నిలిపి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఓడీఎఫ్‌పై వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడిన రాయపర్తి, పర్వతగిరి, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎంపీడీఓలను, స్పెషల్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. రాయపర్తి, పర్వతగిరి మండలాల ఎంపీడీఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ మందలించారు. తండాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో జాప్యాన్ని తొలగించడానికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారి పోరిక కరంచంద్‌ను ఆదేశించారు. పనులను స్వయంగా పర్యవేక్షించాలని డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు.

మిషన్–4కు నిధులు

235 చెరువులకు మరమ్మతు పనులు

వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం చిన్ననీటి వనరుల పునరుద్ధరణ కోసం చేపట్టిన మిషన్ కాకతీయ పథకంలో భాగంగా నాలుగో విడతలో ఉమ్మడి జిల్లాలోని 658 చెరువులకు మరమ్మతు చేపట్టేందుకు ఇటీవల అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. ఈ మేరకు ఎంపి క చేసిన చెరువుల ప్రతిపాదనలు ఈఎన్సీ కార్యాలయానికి పంపించగా, ప్రభుత్వం నిధుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో తొలివిడతగా 235 జలాశయాలకు రూ. 84.34 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో మొత్తం 5,862 చెరువులను ప్రతి ఏటా 20 శాతం చొప్పున ఐదేళ్లలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో ప్రతి ఏటా వేయికి పైగా చెరువులను ఈ పథకంలో ఎంపిక చేసి మరమ్మతు చేయిస్తోంది. మిషన్–1లో 1,272, మిషన్–2లో 1,331, మిషన్–3లో 758 చెరువులను ఎంపిక చేయగా మిషన్–4లో ఆ సంఖ్య 658కి చేరింది.

మిషన్–4లో ఎంపిక చేసిన చెరువులు జిల్లాల వారీగా

జిల్లా	లక్ష్యం	మంజూరైన చెరువులు	కేటాయింపులు (రూ.కోట్లలో)
వరంగల్ అర్బన్	067	25	6.85
వరంగల్ రూరల్	157	71	14.88
భూపాలపలి	146	19	4.99
జనగామ	154	23	9.64
మహబూబాబాద్	134	97	47.98
మొత్తం	658	235	84.34

పచ్చదనం జాడేది..!

▸మొదటిపేజీ తరువాయి



సంగెం : మండల కేంద్రంలో ఎండిపోయిన మొక్క

నిర్ణయించగా 1,12,54,894 మొక్కలు నాటారు. వీటిలో 1,04,43,126 మొక్కలను జియో ట్యాగింగ్ చేశారు. ఈ మొక్కలు నాటేందుకు రూ.2,45,46,260 ఖర్చు చేశారు. అటవీశాఖ, డీఆర్డీఏ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పట్టు, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్, మైనర్ ఇరిగేషన్, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్‌లు, తూనికలు కొలతలు, విద్యాశాఖ, మైనింగ్, సంక్షేమం, టీఎస్ఐఐసీ, రైల్వే, సహకార, మార్కెటింగ్, ఆర్టీసీ, ఖాదీ, మైనార్టీ, పశుసంవర్ధక, యువజన క్రీడలు, బీసీ, ఎస్సీ వెల్ఫేర్, పంచాయతీరాజ్, ఎన్‌హెచ్ఏఐ, ఆర్అండ్బీ, ఐటీసీ తదితర 29 ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సిబ్బంది హరితహారంలో పాల్గొన్నారు.

పర్యవేక్షణ కరువు..

ఏడాది ముందు నుంచే హరితహారం విజయవంతం చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తుంటారు. ఉపాధి హామీ పథకం కింద వన నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. మరో వైపు అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలను ప్రారంభించి మొక్కలు పెంచుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కాగానే మొక్కలను నాటుతున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ నాటిన మొక్కలను పర్యవేక్షించడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా నాటిన మొక్కలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయి. ఒక ఉద్యమంలా సాగుతున్న హరితహారం స్ఫూర్తిని వదిలివేస్తున్నారు.

పట్టించుకోని హరిత కమిటీలు

హరితహారంలో నాటిన మొక్కల రక్షణ చర్యలు చేపట్టేందుకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించలేదు. దీంతో గ్రామ పంచాయతీలు పట్టించుకోకుండా వదిలేశాయి. జిల్లాలో 269 గ్రామ హరిత రక్షణ కమిటీలను సర్పంచ్ అధ్యక్షుడిగా ఏర్పాటు చేశారు. హరిత రక్షణ కమిటీలకు కేవలం నాటే వరకే పరిమితమయ్యాయి. హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ కల్పించడానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో 9వేల జాలీలను ఏర్పాటు చేసినా అవి ఉన్నాయా.. లేవా చూసుకునే వారే లేకుండా పోయారు.

శాఖల మధ్య సమన్వయ లోపం..

ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కుదరకపోవడంతో హరితహారం సక్సెస్ కావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామీ, అటవీ శాఖల మధ్య పూర్తిస్థాయిలో సహకారం లేక నాటిన మొక్కలను కాపాడే బాధ్యతను తీసుకోవడం లేదు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నాటిన మొక్కలకు మాత్రమే సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో నాటిన మొక్కలను పట్టించుకోకపోవడంతో ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా నాటిన మొక్కలను కాపాడడం కోసం ప్రత్యేక ప్రణాళికనే అమలు చేస్తే జీవించిన మొక్కలను చెట్లుగా పెరగడానికి అవకాశం ఉంటుంది.



రాయపర్తి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట పూర్తిగా ఎండిపోయిన మొక్క

గురిమెళ్ల అడవుల్లో కూంబింగ్

- ఎన్డీ దళనేత అశోక్ లక్ష్యంగా గాలింపు
- సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ముమ్మర తనిఖీలు
- పోలీసుల అదుపులో బయ్యారం ఏరియా దళ కమాండర్, గురిమెళ్ల వాసులు?



గురిమెళ్ల గ్రామం



గురిమెళ్ల పాఠశాల భవనం

బయ్యారం(ఇల్లందు): న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) ఖమ్మం – వరంగల్ ఏరియా కమిటీ కార్యదర్శి అశోక్ లక్ష్యంగా పోలీసులు నిర్వహిస్తున్న కూంబింగ్ అటవీప్రాంతంలో అలజడి సృష్టిస్తోంది. అశోక్ స్వగ్రామం బయ్యారం మండలం గురిమెళ్ల కేంద్రంగా బయ్యారం, మహబూబాబాద్, గూడూరు మండలాల్లోని అటవీప్రాంతాల్లో పోలీస్ బలగాలు గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు భారీగా కూంబింగ్ నిర్వహించాయి. అశోక్ సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా గురిమెళ్ల, వినోభానగర్ ప్రాంతాల్లో ఉన్నాడనే సమాచారం మేరకు కూంబింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అశోక్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతడికి సహకరిస్తున్నారనే అనుమానంతో పోలీసులు గురిమెళ్లకు చెందిన గౌరారం ఉపసర్పంచ్ లచ్చుతోపాటు అదే గ్రామానికి చెందిన రాము, హతిరాంను అదుపులోకి తీసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

ఉలిక్కిపడిన పల్లెలు

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా పేరున్నప్పటికీ గౌరారం పంచాయతీలోని వినోభానగర్, గురిమెళ్లతోపాటు మహబూబాబాద్ మండలంలోని మొట్లతండా తదితర ప్రాంతంలో గతంలో పోలీసు బలగాలు పెద్ద ఎత్తున వచ్చిన సందర్భాలు లేవు. శుక్రవారం నాలుగు నుంచి ఐదు వాహనాల్లో గౌరారం వైపున పోలీస్ బలగాలు అక్కడి నుంచి వినోభానగర్, మొట్లతండా మీదుగా గురిమెళ్లకు వెళ్లాయి. గురిమెళ్లలో అశోక్ కొరియర్లుగా అనుమానిస్తూ ముగ్గురిని అదుపులోకి తీసుకుని పోలీసు బలగాలు గ్రామానికి నాలుగు వైపులా విడిపోయి కూంబింగ్‌ను మొదలుపెట్టినట్లు సమాచారం. అయితే మధ్యాహ్నం వరకు ఆచూకీ లభ్యం కాకపోవడంతో వెనుదిరిగి వెళ్లాయి.

రెండు రోజుల ముందే..

అశోక్ ఇంటికి రెండు రోజుల ముందే వెళ్లిన పోలీసులు అతడిని లొంగిపోవాలని చెప్పాలని కుటుంబసభ్యులతో అన్నట్లు సమాచారం. అశోక్‌కు ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన అధికారులు అటు వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. కొన్నేళ్లుగా అజ్ఞాత జీవితం గడుపుతున్న అశోక్ లక్ష్యంగా జరుగుతున్న కూంబింగ్‌తో ఎప్పుడు ఏం జరుగుందో తెలియని అయోమయస్థితి నెలకొంది.

పోలీసుల అదుపులో దళకమాండర్?

న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) బయ్యారం ఏరియా దళకమాం డర్ రాంబాబును శుక్రవారం తెల్లవారుజా మున అతడి ఇంటి నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాంబాబును అదుపులోకి తీసుకున్న తర్వాతే పోలీసులు వినోభానగర్, గురిమెళ్లకు చెందిన పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించటంలేదు.

రాంబాబును కోర్టులో హాజరుపర్చాలి



విలేకరులతో మాట్లాడుతున్న ముఖ్తార్‌పాషా

కోయగూడెంలో పోలీసులు అదుపులో తీసుకున్న తమ పార్టీకి చెందిన రాంబాబును వెంటనే కోర్టులో హాజరుపర్చాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ముఖ్తార్‌పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం బయ్యారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే వినోభానగర్, గురిమెళ్లకు చెందిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని చిత్రహింసలను పెట్టడం తగదన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు మదార్, తుడుం వీరభద్రం, మాధంశెట్టి నాగేశ్వరరావు, కొదుమూరి వీరభద్రం, పాయం సమ్మయ్య, వంగూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

లొంగిపోవాలని చెప్పమన్నరు..



రెండు రోజుల క్రితం పోలీసులు మా ఇం టికి వచ్చి అశోక్‌ను లొంగిపోమ్మని మాతో చెప్పారు. ఎప్పుడో పార్టీలోకి వెళ్లిన అశోక్ మేము చెపితే వింటాడా అని అప్పుడే చెప్పాం. ఇవ్వాల పోలీసులు వచ్చి మా ఊర్లోని ముగ్గురిని పట్టుకెళ్లారు.

– సనప లచ్చమ్మ, అశోక్ అత్త, గురిమెళ్ల

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

డోర్నకల్: మనస్తాపానికి గురై ఓ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ముల్కలపల్లిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ముల్కలపల్లి గ్రామానికి చెందిన బానోత్ స్వప్న(16) ఖమ్మం ఉమెన్స్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. బుధవారం సాయంత్రం ఇంట్లో బీరువాకు అతికించిన ఫొటోను తొలగించాడంటూ తమ్ముడితో గొడవపడింది. దీనిపై తండ్రి వెంకన్న స్వప్నను మందలించడంతో మనస్తాపానికి గురైన స్వప్న పురుగుమందు తాగింది. కుటుంబ సభ్యులు వెంటనే స్వప్నను ఖమ్మంకు తరలించి ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న స్వప్న పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతి చెందింది. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వప్న మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు రాజేందర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

గణపురం(భూపాలపల్లి): విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షి గడ్డం నర్సయ్య కథనం ప్రకారం..వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మారావుపేటకు చెందిన కేశెట్టి గిరిబాబు(40) తన మూడెకరాల పొలం లో దుక్కికి నీరు పెడుతానికి వెళ్లాడు. మధ్యాహ్నం భోజనం చేసివచ్చిన తరువాత కరెంట్ మోటార్ పనిచేయడం లేదని గిరిబా బు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ మోటర్‌కు ఉన్న విద్యుత్ తీగను చేతితో పట్టుకొని చూసుకుంటూ వచ్చాడు. గిరిబాబు వి ద్యుత్ తీగను చేతితో పట్టుకొని వస్తుండగా విద్యుత్ తీగ ఒక చోట ఫేయిలయింది. గిరి బాబు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లున్నారు.

ఘరానా మోసం

- బోగస్ కంపెనీ పేరిట డిపాజిట్ల సేకరణ
- బాధితుడి ఫిర్యాదుతో నిందితుడి అరెస్ట్



భీమారం: నిందితుడిని అరెస్ట్ చూపిస్తున్న ఎస్సై

భీమారం: ఓ బోగస్ కంపెనీ ఘరానా మోసానికి పాల్పడింది. కర్నాటక రాష్ట్రం బెంగుళూర్ కేంద్రంగా స్థాపించిన గ్లోబల్ కాపిటల్ ఇన్వెస్టర్ కంపెనీ ప్రతినిధులు చివరకు కటకటలపాలయ్యారు. ఏడాదిన్నర క్రితం నమోదైన కేసులో నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం..గీసుకొండ మండలం ఊకల్‌కు చెందిన దుగ్గంపూడి రా యపురెడ్డి అలియాస్ ప్రవీణ్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు ఇద్దరు కలిసి కర్నాటక రాష్ట్రం బెంగుళూర్‌లో గ్లోబల్ కేపిటల్ ఇన్వెస్టర్ అనే కంపెనీని స్థాపించారు. ఈ కంపెనీ ద్వారా వివిధ పథకాలకు రుణాలు ఇస్తామని ప్రకటనలు ఇచ్చారు. కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. దీంతో నగరంలోని జవహార్‌కాలనీకిచెందిన రాముతో పాటు తొర్రూరు, మహబూబ్‌నగర్, కడప హైదరాబాద్‌లకు చెందిన పలువురు పథకాల కోసం ఏడాదిన్నర క్రితం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ మేరకు రాయపురెడ్డి, నాగేశ్వర్‌రావులు హన్మకొండకు వచ్చి దరఖాస్తులను పరిశీలించారు. కొన్నిరోజుల తర్వాత రుణం మంజూరైనట్లు వారికి ఫోన్ చేశారు. బెంగుళూర్‌కు రావాలని సూచించారు. ఈ మేరకు లబ్ధిదారులు బెంగుళూర్‌లో ఉన్న గ్లోబల్ కేపిటల్ ఇన్వెస్టర్ కంపెనీకి వెళ్లారు. అయితే పాడిపరిశ్రమ నిర్వహణకు రూ.20లక్షల రుణం కోసం దరఖాస్తు చేసిన రాముకు రూ.5లక్షలు డిపాజిట్ చేయాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. కంపెనీ ప్రతినిధుల సూచనల మేరకు రాము రూ.5లక్షలు గ్లోబల్ కేపిటల్ ఇన్వెస్టర్ కంపెనీ ఖాతాలో జమా చేశాడు. ఆ తర్వాత అందుకు సంబంధించిన రశీదు తీసుకెళ్లి మంజూరైన రూ.20లక్షలు ఇవ్వాలని కోరాడు. అందుకు కంపెనీ ప్రతినిధులు రూ.20లక్షల సంబంధించిన చెక్కులను రాముకు అందించారు.

ఖంగుతిన్న లబ్ధిదారుడు..

కాగా, రుణం మంజూరైందని సంతోషంతో వచ్చిన రాముకు ఆ ఆనందం 24గంటలు కూడా లేదు. బ్యాం కుకు వచ్చి ఆ చెక్కులను వేస్తే..అందులో డబ్బులు లేవని అధికారులు వెల్లడించారు. దీంతో లబ్దిదారుడు ఖంగు తిన్నాడు. వెంటనే కంపెనీ ప్రతినిధులకు ఫోన్ చేసినా.. స్వీచ్ ఆఫ్ అనే సమాదానం. ఈమేరకు ఆరు నెలల క్రితం కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా డు. శుక్రవారం నిందితుడి అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై భీమేష్ తెలిపారు. సుమారు రూ.1.25 కోట్ల వరకు డిపాజిట్‌లు సేకరించినట్లు ఎస్సై చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మావోయిస్టు మహిళా కమాండర్ అరెస్ట్

- ఇద్దరు సభ్యులు కూడా..
- రూ.35 వేల నగదు
- విప్లవ సాహిత్యం స్వాధీనం



ప్లాటూన్ కమాండర్ లక్ష్మిని అరెస్టు చూపుతున్న ఏఎస్పీ

ఏటూరునాగారం: మావోయిస్టు పార్టీ ప్లాటూన్ కమాండర్, ఇద్దరు మిలీషియా సభ్యులను అరెస్టు చేసినట్లు ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఏఎస్పీ కార్యాలయంలో వారి అరెస్టును చూపించారు. ఏఎస్పీ కథనం ప్రకారం.. వెంకటాపురం(కే) పోలీసులు, సీఆర్‌పీఎఫ్ ఎఫ్/141 బెటాలియన్ సిబ్బంది వెంకటాపురం పరిసర ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించారు. వారిని పట్టుకొని విచారించగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరంగఢ్ బిలాక్ మండలం ఉర్రెం గ్రామానికి చెందిన మావోయిస్టు ప్లాటూన్ కమాండర్ మడివి పాండే అలియాస్ సుశీల అలియాస్ లక్ష్మి, భీమారం గ్రామానికి చెందిన మిలిషియా సభ్యులు రమేష్, నందినిగా వెల్లడైంది. మడివి పాండే 2009 నుంచి సీపీఐ(మావోయిస్టు)లో మిర్తూర్ ఎల్‌ఓఎస్, బైరంఘడ్ ఎల్‌జీఎస్, బైరంగఢ్ ప్లాటూన్, గంగలూర్‌లో ఆర్గనేజేషన్ స్క్వాడ్‌లో పనిచేసింది. 2014లో ఏరియా కమిటీ సభ్యురాలిగా ప్రమోట్ అయి 2015 నుంచి సీపీఐ(మావోయిస్టు) సెంట్రల్ కమిటీ మెంబర్ కటకం సుదర్శన్ అలియాస్ ఆనం ద్, దూలదాదాకి ప్రొటెక్షన్ టీమ్ ప్లాటూన్ కమా ండర్‌గా పనిచేస్తోంది. ఛత్తీస్‌గఢ్ ఏరియాలో జరిగిన పలు ఘటనలతోపాటు తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2015 జనవరిలో వాజేడు మండలం టేకులగూడెం గ్రామం వద్ద రోడ్డు పనులకు సంబ ంధించిన వాహనాలను తగులబెట్టిన కేసులో, 2015 మేలో జెల్ల అటవీ ప్రాంతంలో కోడిజుట్టుగుట్ట వద్ద పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొంది. అలాగే 2017 మార్చిలో పాలెం ప్రాజెక్టు వద్ద పోలీసులను చంపడానికి పెట్టిన మందుపాతర ఘటనలో, 2017 డిసెంబర్‌లో పీఎల్‌జీఏ వారోత్సవాల సందర్భంగా పోలీసులను చంపడానికి కొత్తపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వాల్‌పోస్టర్ కింద మందుపాతర అమర్చిన ఘటనల్లో పాల్గొంది. ఈమెకు అటవీ ప్రాంతంలో భుజానికి గాయం కావడంతో బీమారం గ్రామానికి చెందిన మిలిషియా సభ్యులు రమేష్, నందినితో కలిసి ఆస్పత్రి వెళ్లి చికిత్స చేయించుకొని తిరిగొస్తూ వెంకటాపురం వద్ద పోలీసులకు చిక్కారు. వారి నుంచి రూ.35 వేల నగదు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఏఎస్పీ చెప్పారు. సమావేశంలో వెంకటాపురం సీఐ రవీందర్, బండారి కుమార్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ జాలర్‌సింగ్ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు–	ఖాళీ లేవు
రూ.50 గదులు–	ఖాళీ లేవు
రూ.100 గదులు–	ఖాళీ లేవు
రూ.500 గదులు–	ఖాళీ లేవు
సేవలు	
సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
విజయమసూరి(పాతవి)	1800	1700
ఎంటీయూ1001 రకం	1550	1500
వ్యాపారస్థులు(పాతవి)	1249	1155
పల్లికాయ	4511	3900
కందులు	4209	3312
పెసర్లు	4712	4512
అలుచందలు(నల్లవి)	5013	4929
అలుచందలు(ఎర్రవి)	4722	4722
చిక్కుడు	1013	1013
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5000	4700
మిర్చి(క్వింటాల్)		
తేజ	8600	4600
తాలు	3200	1000

పాడి-పంట

పాల ఉత్పత్తి.. సూచనలు

- ఆరోగ్యంగా ఉన్నప్పుడే పాలను పితకాలి
- శుభ్రమైన నీటినే వాడాలంటున్న అధికారులు



తిమ్మరాయనిపహాడ్‌లో పాలు పితుకున్న మహిళా రైతు

చెన్నారావుపేట(నర్సంపేట): పాడి రైతులు పరిశుభ్రమైన, నాణ్యమైన పాలను ఉత్పత్తి చేసినప్పుడే లాభాలు గడిస్తారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. పరిశుభ్రత పాటిస్తేనే పాలు చెడిపోకుండా, పులవకుండా ఎక్కువకాలం నిల్వ ఉంటాయి. వీటిని దూర ప్రాంతాలకు సైతం రవాణా చేసి మంచి ధరకు అమ్ముకోవచ్చు. అపరిశుభ్రమైన, కలుషితమైన పాలు తాగే వారికి అనేక రకాల వ్యాధులు సంభవిస్తాయి. పరిశుభ్రమైన పాల నుంచి తీసిన వెన్న, నెయ్యి వంటి పదార్థాల నాణ్యత బాగా ఉండి ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.ఒక్క మాటలో చెప్పాలంటే పరిశుభ్రమైన పాలను ఉత్పత్తి చేస్తే శ్రమకు తగిన ఫలితం దక్కడంతో పాటు వినియోగదారుల ఆరోగ్యాన్ని కూడా సంరక్షించిన వారావుతారు. పాలు పితికేటప్పుడు పడికిలి తోనే పాలు పితకాలని, పాడి రైతులు తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షుడు ముద్దసాని శ్రీధర్ వర్మ (9885458987)పలు సూచనలు చేశారు.

ఆరోగ్యవంతంగా ఉన్న పాడి పశువుల నుంచి పితికిన పాలు స్వచ్ఛంగా,శుభ్రంగా ఉంటాయి.మశూచి, గాలికుంటు,రేబిస్, దొమ్మ, బ్రూసెల్లోసిస్, పొదుగువాపు వంటి వ్యాధులు సోకిన పాడి పశువులు అనారోగ్యంగా ఉన్నంత వరకు వాటి నుంచి పాలు పితకకూడదు.

వీరు పాలు పితక కూడదు..

పాలు పితికే వ్యక్తి కూడా ఆరోగ్యవంతుడై ఉండాలి. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి పాలు పితికితే అవి కలుషితమయ్యే ప్రమాదం ఉంది. న్యూమోనియా, జలుబు, టైపాయిడ్, క్షయ, డిప్తీరియా, గజ్జి, తామర, కలరా, అమీబియాస్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు పాలు పితకకూడదు. సిగరెట్లు తాగేవారు, గుట్కాలు నమిలేవారు కూడా పాలు పితకకూడదు. అలాగే జ్వరం ఇతరాత్ర అనారోగ్యాలతో బాధ పడుతున్నవారు పాలు పితకడం మంచిది కాదు. పాలు పితికే వ్యక్తి శుభ్రమైన బట్టలు ధరించాలి. చేతి గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి.

శుభ్రత తప్పనిసరి..

గాలి వెలుతురు బాగా వచ్చే ఎత్తయిన ప్రదేశంలో పశువుల పాకను నిర్మించుకోవాలి. పాకాలలోని మురుగునీరు ఎప్పటికప్పుడు బయటకు పోయేలా ఏర్పాటు చేసుకోవాలి. గచ్చు లేదా నేలను పొడిగా శుభ్రంగా ఉంచుకోవాలి. డెటాయిల్‌తో నేలను ప్రతీరోజు శుభ్రం చేసుకోవాలి. ఎలుకలు బొద్దింకలు, క్రిమీ కీటకాలు పాకలోకి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. బూజు, దుమ్ము లేకుండా పశువుల పాకల్ని ఎలప్పుడు శుభ్రం చేయాలి.

వాడే పాత్రలు :పశువుల పాకలే కాదు.. పాలు పిండే పాత్రలు కూడా పరిశుభ్రంగా ఉండాలి. అల్యూమినియం లేదా స్టీలుతో తయారు చేసిన పాత్రలనే పాలు పితకడానికి ఉపయోగించాలి. రాగి పాత్రలు వాడకూడదు. సొట్టలు, గీట్లు పడిన పాత్రలు వాడితే వాటిలో మురికి చేరి పాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి అలాంటి పాత్రల్ని కూడా వాడకూడదు. పాల పాత్రల్ని ప్రతి రోజు రెండు పూటలు తోమాలి. వేడి నీటిలో వాషింగ్ సోడా కలిపి, ఆ నీటిలో పాత్రల్ని కడిగి, ఎండలో ఆరబెట్టాలి. పాలు పితికే ముందు పాడి పశువు వెనుక భాగం, తొడలు, పొదుగు శుభ్రంగా కడిగి గుడ్డతో తుడవాలి.

శుభ్రమైన నీటిని వాడాలి..

పాల పాత్రల్ని కడగడానికి పరిశుభ్రమైన నీటిని ఉపయాగించాలి. పాల రంగుపై ప్రభావం చూపే ఖనిజ లవణాలు(గంధకం, ఇనుము వంటివి) ఉన్న నీటిని వాడకూడదు. పాలలో బాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతుంది. కాబట్టి పితికిన తర్వాత 2–3 గంటల్లో పాలను పాల సేకరణ కేంద్రానికి పంపకూడదు. పాల కేంద్రానికి పంపే ముందు పాలను వడపోయాలి. పచ్చిగడ్డిని మేపినప్పుడు క్రిమిసంహారక మందుల అవశేషాలు, చికిత్స చేసినప్పుడు యాంటిబయాటిక్స్ అవశేషాలు పశువుల శరీరంలో చేరే అవకాశం ఉంది.

– శ్రీధర్‌వర్మ, పశువైద్యాధికారి

ఉద్యానవన పంటలలతో రైతులకు మేలు



బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారి సుహాసిని

దుగ్గొండి(నర్సంపేట): వాణిజ్య పంటలు, ఆహార పంటలు కాకుండా ఉద్యానవన పంటలు సాగుచేస్తే రైతుకు లాభదాయకంగా ఉంటుందని నర్సంపేట ఉద్యానవన అధికారి సుహాసిని అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో కొలువుల రాజమల్లు సాగుచేసిన బొప్పాయి తోట, కొత్తపెల్లి తిరుపతి సాగుచేసిన బంతితోటను ఆమె శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఉద్యానవన పంటలు సాగు చేసి లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ దేవేందర్, రైతులు రాజమ ల్లు, తిరుపతి, గిన్నె ప్రభాకర్ పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.2°/14.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5


బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00	న్యూస్ ఫీచర్
ఉ.08.30	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	న్యూస్ ఫీచర్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.12.00	మూవీ మ్యాటర్స్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.08.00	సాక్షి న్యూస్
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యాక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్




స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా





(Dwaraka) https://t.me/telugudailynews

'అక్షరజ్యోతి'పై అయోమయం

- సాక్షరభారత్ కొనసాగింపుపై స్పష్టత కరువు
- డిసెంబర్ 31తో ముగిసిన గడువు
- ఆందోళనలో కోఆర్డినేటర్లు

వర్ధన్నపేట: గ్రామీణ ప్రాంత నిరక్షరాస్య వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం ప్రవేశపెట్టిన సాక్షరభారత్ కొనసాగింపుపై అయోమయం నెలకొంది. 2010లో ప్రారంభమైన సాక్షర భారత్ కార్యక్రమంలో గత ఏడాది డిసెంబర్ 31తో గడువు ముగిసింది. కానీ, రోజులు గడుస్తున్న సేవలు పునఃప్రారంభం కాక పోవడతో సంస్థ కోఆర్డినేటర్లు ఆందోళనకు గురవుతున్నారు.

నెరవేరని లక్ష్యం..

గ్రామీణ స్థాయిలో సాక్షరభారత్ కార్యక్రమాలు ఏడేళ్లుగా కొనసాగాయి. కానీ, కేంద్రాలపై పర్యవేక్షణ లోపంతో కార్యక్రమం మొక్కుబడిగా సాగిందనే విమర్శలు ఉన్నాయి. వర్ధన్నపేట మండలంలో 48 కేంద్రాలు, రాయపర్తిలో 46 కేంద్రాలు, పర్వతగిరిలో 38 కేంద్రాలు ఉన్నాయి. కార్యక్రమ నిర్వహణకు ఒక్కో కేంద్రానికి ఒక కో ఆర్డినేటర్‌ను ప్రభుత్వం నియమించింది. ఐదు విడతల్లో కొనసాగిన కార్యక్రమంలో రాయపర్తిలో 10వేలు, వర్ధన్నపేటలో 13వేలు, పర్వతగిరిలో 9వేల మంది నిరక్షరాస్య వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దినట్లు అధికారులు వెల్లడించారు. కానీ, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్య వయోజనులు ఉండడం గమనర్హం.



డిమాండ్లను నెరవేర్చాలని నిరసన వ్యక్తం చేస్తున్న కో ఆర్డినేటర్లు (ఫైల్)

కోఆర్డినేటర్లకు అందని వేతనాలు..

వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాల్లో 138 మంది కోఆర్డినేటర్లు సాక్షరభారత్‌లో సేవలందిస్తున్నారు. ఇందులో మండల కో ఆర్డినేటర్లకు రూ. 6వేలు, గ్రామ కోఆర్డినేటర్లకు రూ. 2వేలు వేతనంగా చెల్లించాల్సి ఉంటుంది. కానీ, కార్యక్రమాన్ని ముగించిన ప్రభుత్వం కో ఆర్డినేటర్లుకు 15 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. పెడింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి, డిమాండ్లు పరిష్కరించాలని గత సెప్టెంబర్‌లో నిరసన దీక్షలు చేపట్టారు. ఇప్పటికీ వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేయడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

సాక్షరభారత్ లక్ష్యాలు..

- గ్రామాల్లోని స్త్రీ, పురుషుల వివరాలు సేకరించి, నిరక్షరాస్యులను గుర్తించాలి. వయోజనులైన నిరక్షరాస్యులను కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి.
- సాక్షరభారత్ కేంద్రంను ఉదయం 7 నుంచి 9 వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగిస్తూ చదవడం, రాయడం నేర్పించాలి.

పథకాన్ని పునరుద్ధరించాలి



గ్రామాల్లో వందశాతం అక్షరాస్యత సాధించడంతో పాటు ప్రభుత్వ పథకాలల్లోనూ గ్రామ, మండల కో ఆర్డినేటర్లు భాగస్వామ్యంతో పనిచేస్తున్నాం. 15 నెలలుగా వేతనాలు లభించకున్నా గ్రామస్థాయిలో సేవలందిస్తున్న, కో ఆర్డినేటర్లుగా ప్రభుత్వానికి సహకరిస్తున్నాం. సాక్షరభారత్‌ను ప్రభుత్వంలో విలీనం చేసి, కో ఆర్డినేటర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. **–పూస మధు, మండల కో ఆర్డినేటర్, రాయపర్తి**

కంప చెట్లను తొలగించాలి



రాయపర్తి: మండలంలోని మైలారం రిజర్వాయర్ కట్టపై కంప చెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించి కట్టపై కంపచెట్లను తొలగించాలని వారు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346435

మౌలిక సదుపాయాలు కల్పించాలి



ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వర్ధన్నపేట: పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌కు పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సూజాతలు వినతి పత్రం అందజేశారు. ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో ఉపాధ్యాయులు శ్రీహరి, వంశీమోహన్, చైతన్య, యాకూబ్‌పాషా తదితరులున్నారు.

అయుత ధర్మ దీక్షకు తరలిరావాలి

వర్ధన్నపేట: గజ్వేల్‌లో శనివారం జరుగనున్న అయుత ధర్మ దీక్షకు తరలిరావాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ పర్వతగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు బసికె రాజు, దామెర రాజశేఖర్‌లు కోరారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించే విధంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోరాటం చేయాలన్నారు. సమావేశంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ సభ్యులు కోతుల కుమారస్వామి, రాజు, హరిలాల్, రవీనా, శ్వేత, రమేష్, వెంకటయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

దైవసన్నిధిలోనే ప్రశాంతత



పూజలు చేస్తున్న జంగా రాఘవరెడ్డి

రాయపర్తి: దైవసన్నిధిలోనే ప్రశాంతత లభిస్తుందని డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ సమన్వయకర్త జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హామ్యానాయక్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, కల్పనాదేవి, కృష్ణారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్సన్

వర్ధన్నపేట: సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్ అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలో టీపీసీసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు, దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం ఊసే లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. కేంద్ర నిధులను ఇతర పథకాలకు వినియోగించుకుంటున్న అత్యంత అవినీతి సీఎం కేసీఆర్ అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తెలిపారన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు అవినీతిలో దూసుకెళ్తున్నారన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరి దిలీప్ కుమార్, నాయకులు కందగట్ల అనిల్, సలీం, కుమారస్వామి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బీటీరోడ్డుగా మార్చాలి



రాయపర్తి: మండల కేంద్రం శివారు రావుల తండా మట్టిరోడ్డును బీటీగా మార్చాలి. వర్షాకాలం వస్తే ఈ రోడ్డుపై నడవలేని పరిస్థితి ఉంటోంది. దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బీటీగా మార్చి దారికష్టాలు తీర్చాలి.

–మల్సూర్, రావులతండా

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

వర్ధన్నపేట :
వి. సానుకుమార్ (S.R) : 9160180799
బి. విద్యాసాగర్, (A.C.O) : 9912440459, ఎం. రాజు (A.C.M): 9912440454
టోల్ ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.

పి. శ్రీధర్: 9951602875
ఎం. రామకృష్ణ: 9010003245

నేటినుంచి ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు

కేయూ క్యాంపస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితి సమావేశాలు శనివార ం, ఆదివారంలో కేయూలోని ఫిజిక్స్ సెమినార్‌హాల్‌లో నిర్వహించబోతున్నారు. ఈ జాతీయ సమితి సమావేశాలు దేశవాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు హాజరుకాబోతున్నారు. శనివారం ఉదయం ప్రారంభమయ్యే జాతీయ సమితి సమావేశాలకు వరంగల్‌కు చెందిన ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రి అధ్యక్షత వహిస్తారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వజిత్‌కుమార్(బీహార్), కేరళ మాజీ హోంశాఖ మంత్రి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బినయ్ విశ్వవ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు వరంగల్ జిల్లాకు చెందిన తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు ప్రసంగిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏఐఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రి తెలిపారు.

నేడు 'మిషన్' పనులపై సమీక్ష సమావేశం

హాజరుకానున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి

మహబూబాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పనులపై శనివారం సమీక్ష సమావేశం ఉంటుందని జేసీ కె దామోదర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రటరీ స్మితా సబర్వాల్ మానుకోట జిల్లా మరిపెడ మండలం మాదిరిపురానికి వస్తున్నట్లు తెలిపారు.సమావేశానికి ఇంజనీర్లు నివేదికలతో హాజరుకావాలని కోరారు.

'ఆప్టా' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



రమాదేవికి మొదటి బహుమతి అందజేస్తున్న అనితారెడ్డి, ఆప్టా నిర్వాహకులు

హన్మకొండ చౌరస్తా: హన్మకొండలోని జేఎన్ఎస్‌లో శుక్రవారం అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా సీడ బ్ల్యూసీ చైర్‌పర్సన్ అనితారెడ్డి హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఆప్టా రాష్ట్ర కన్వీనర్ కూరతోట సదానందం నేతృత్వంలో జరిగిన పోటీలకు న్యాయనిర్ణేతగా విజయలక్ష్మి వ్యవహరించగా, ఆప్టా జిల్లా కోకన్వీనర్లు తుమ్మ ప్రభాకర్‌రెడ్డి, కొట్టె సుధాకర్ రెడ్డి, నిమ్మ మోహన్‌రావు పాల్గొన్నారు. పరకాలకు చెంది న రమాదేవి ప్రథమ బహుమతి, దేశాయిపేటకు చెందిన లావణ్య ద్వితీయ బహుమతి, ఖిలా వరంగల్‌కు చెందిన జ్యోతి తృతీయ బహుమతులను అందుకున్నారు.

మార్కెట్‌లో స్టడీ టూర్



మార్కెట్ కార్యదర్శి నిర్మలతో జర్నలిజం విద్యార్థులు

చెన్నై 'ఏషియన్ కాలేజీ' జర్నలిస్టులు

వరంగల్ సిటీ: భారత్‌లో మంచి పేరు ప్రఖ్యాతలున్న చెన్నైలోని ఏషియన్ జర్నలిజం కాలేజికి చెందిన ముంబై, ఢిల్లీ, కోల్‌కత్తా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం ప్రాజెక్టు స్టడీ టూర్‌లో భాగంగా వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి, క్రయ విక్రయాల తీరును స్వయంగా పరిశీలించారు. ఏసియాలోనే రెండో పెద్ద మార్కెట్‌తో పాటు ఏకైక రెగ్యులేటరీ మార్కెట్ కావడంతో ఫైనలియర్ ప్రాజెక్టులో భాగంగా వరంగల్ మార్కెట్‌కు విచ్చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి నిర్మల ద్వారా గత 5సంవత్సరాల పంట సరుకుల రాక, గరిష్ట, కనిష్ట ధరలు, రైతుల లాభ నష్టాలు,మార్కెట్ ఆదాయం, అధికారులు, మార్కెట్ కమిటీ పాత్రల గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు .కార్యక్రమంలో ఇంగ్లిష్ జర్నలిజం విద్యార్థులు సందీప్,గ్రీష్మా,ఆయోషా, సోమోష్, కస్రమ్, డబ్లూత్ ఉన్నారు.

జాతీయస్థాయి విద్యార్థి సదస్సు ప్రారంభం

న్యూశాయంపేట: బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో మూడురోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి విద్యార్థి సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. కళా శాలలోని ఆడిటోరియంలో సొసైటీ ఆఫ్ ఇండియా చైర్మన్ కే.మోహన్‌రాయుడు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో అనేక రంగాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ 5వ ఎడిషన్ బుక్‌లెట్, అండ్ సీడీని ఆవిష్కరించారు. సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 350మంది ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాల ఐఈఈఈ చాప్టర్ కన్వీనర్ బి.శ్రీదేవి, నాగరాజు అధ్యాపకులు పాల్గొన్నారు.

పొగమంచుతో పలు రైళ్ల ఆలస్యం

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌కు శుక్రవారం రావల్సిన పలు రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా చేరుకున్నాయి. ఉత్తరాదిన పొగమంచు, బల్లార్షా మార్గంలో ట్రాక్ మరమ్మతు కారణంగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు కాజీపేట రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రా బాద్ – గోరఖ్‌పూర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ 10 గంటలు, బెంగళూర్–హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్ 4 గంటలు, న్యూఢిల్లీ–హైదరాబాద్ వెళ్లే తెలంగాణ ఎక్స్‌ప్రెస్ 15 గంటలు (ఇండెఫినెట్) నిజాముద్దీన్–విశాఖపట్నం వెళ్లే లింక్ ఎక్స్‌ప్రెస్ 15 గంటలు, తిరుపతి–నిజాముద్దీన్ వెళ్లే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ 5 గంటల ఆలస్యంగా నడవడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONE SITTING
■ One Sitting / Year wise. 10th/ Inter/ Degree/ P.G/ MBA/ MCA/ Diploma & B.Tech. Admission Last Date: 15-01-2018. Cont. Authorised Center. Students College, Wgl- 7731857190, HNK- 9246898595. [W-688273]

DISTANCE EDUCATION
■ Acharya Nagarjuna University Center for Distance Education. B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, M.S.W, MCA, MBA, JMC, IT, BLISc, MLISc. 9030577221, 9392919190. [M-20]

స్పెషల్ కంప్యూటర్ శిక్షణలు
■ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్, మొ॥ 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-680995]

Real Estate

కుడా లేఅవుట్ ప్లాట్లకై
■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన, కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-688314]

PLOT FOR SALE
■ గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో కుడా అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం. Shekar Reddy. 8106968963 [W-688311]

■ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688310]

■ హైదరాబాద్‌లో హయత్‌నగర్, అంబర్‌పేట, కోహెడ, జనచైతన్య & శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. వెంటనే సంప్రదించండి. ఫోన్: 9849123347. [H-696434]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

TO-LET
■ HNK, నక్కలగుట్ట, మయూరి కాంప్లెక్స్ (ఆగారెడ్డి కాంప్లెక్స్)లో 1st ఫ్లోర్‌లో 2 నార్త్ ఫేసింగ్ షట్టర్స్ ఆఫీసులకు, కమర్షియల్స్‌కు కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: ఆగారెడ్డి- 9490380382. [W-688272]

Services

మహా వారి READY MIX
■ Ready to Cook Roties & Poori 3 ని॥ల్లో Ready చేసుకోవచ్చు. ఇడ్లీ, దోశ, వడ, పెసరట్టు, బోండా పిండి లభించును. Call for Door Delivery. Cell: 9951012222. [W-680996]

CIBIL SERVICES
■ CIBILకి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-680991]

SAREES
■ న్యూ ఇయర్, సంక్రాంతి స్పెషల్: కంచి పట్టు, బెనారస్, ఉప్పాడ, ఇక్కత్, కలకత్తా వర్క్స్, సూరత్ క్యాట్‌లాగ్స్, ఆల్ Fancy శారీస్, మ్యానిఫ్యాక్చరింగ్ రేట్‌కి లభించును. సూరత్, కలకత్తా, బెనారస్, బొంబాయి డైరెక్ట్‌గా Purchase చేయబడును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు సంప్ర: Sec-bad: 7095930991, Hyd: 91210 17798. E/G ద్వారపూడి :7337530467. [HA-1788]

బ్యూటీషియన్, టైలరింగ్ ఉచిత శిక్షణ
■ బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45సం॥లోపు. మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ. సంప్ర: 8297263586, 7981498911. [W-688312]

BUSINESS SERVICES

GOLD FINANCE
■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358. [B-6126]

BUSINESS OFFER
■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

HEALTH CARE

SKIN & SEX SPECIALIST
■ అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర: డా॥ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]

Wanted

■ ISO 1400I: 2015 సర్టిఫైడ్ గల రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ Wanted Jobs to Work on role basis. Q: Any Graduation (B.Com, B.Sc, B.Pharm, B.Tech also) Sal: 8500/- above. Cont: 9700085250. [W-688275]

■ సొంత 4 వీలర్ వెహికిల్ కల్గియుండి ప్రముఖ రియల్ ఎస్టేట్‌లో మేనేజర్స్‌గా చేయుటకు అర్హత గల అభ్యర్థులు కావలెను. సంప్రదించండి: సెల్: 8519964113, 9121081986. [W-688276]

■ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో గవర్నమెంట్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకై యువతీ యువకులు కావలెను. సెల్: 7660998282, 7799669266. [W-680994]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పని చేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,500. OTతో 18,000/- బోనస్ 2 వేలు. రూం+ బో॥ఫ్రీ. 9989405910 / 7799687165. [V-304]

■ నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్ పార్ట్/ఫుల్ టైం చేస్తూ హై ఇన్‌కమ్ ఎర్న్ చేసుకొనే అవకాశం. Qly: 10th to Any Degree, Age: 20+ ✆ 7842319593. [B-699566]

■ Hydలో ప్ర. కంపెనీలో డైరెక్ట్ జాబ్. వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె॥గార్డ్స్ కా॥. జీ: 12000 -18000, భో జనం+రూం ఫ్రీ. సంప్ర: IDPL Bus Stop, బాలానగర్, Hyd., 8367587224 [H-694786]

■ పెద్దవారికి సేవ చేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7330007407. [H-695930]

■ ఇంటిపని, వంటపని, పిల్లలను చూసుకొనుటకు కుక్స్, పేషెంట్ కొరకు భార్యాభర్తలు & ఆడవాళ్ళు కావలెను. వసతి+భోజనం ఫ్రీ. జీ॥ 10,000/- - 18,000/-. Ph: 9030517771, 8185890206. [H-695289]

■ నర్సంపేట, తొర్రూరు, భూపాల్‌పల్లి, జనగాం మండలాల్లో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ. 8500427978, 7680954625. [T-0890796]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 205/-రూ॥ అదనపు లైను 55/- రూ॥లు మాత్రమే

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9010144453 9505507558
వరంగల్ 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

పట్టణానికి తాగునీటి కటకట..!

- అడుగంటిన చలివాగు చెక్‌డ్యామ్
- వేసవికి ముందే నీటి ఎద్దడి..
- ఆగని వరినాట్లు
- ప్రత్యామ్నాయ చర్యలే గత్యంతరం ..



అడుగంటిన పరకాల చలివాగు చెక్ డ్యామ్





చలివాగు ఒడ్డున చెరువును తలపిస్తున్న పొలాలు

పరకాల: పరకాల పట్టణ ప్రజల దాహార్తి తీర్చ డానికి కోట్లాది రూపాయాలు వెచ్చించి చలివాగుపై చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పను లు అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో వేసవికి ముందే తాగు నీటి ఎద్దడి ఏర్పడే సూచ నలు కనిపిస్తుఆన్నయి. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనం కొట్టొ చ్చినట్లు కనపడుతుంది. దీనికి తోడు చలివాగు ఆయకట్టు రైతులు రబీకి సిద్ధమవుతున్నారు. పరకాల నగర పంచాయతీ పరిధిలో 7748 కుటుంబాలు ఉండగా 2011 జనాభా లెక్కల ప్రకారం 30,127 మంది ఉన్నారు. పట్టణ వాసుల తాగునీటి అవసరాలను చలివాగు తీర్చుతుంది. వచ్చే వేసవి వరకు పట్టణ ప్రజల తాగునీటి అవసరాలకు రందీ లేదని వారం రోజుల క్రితం పరకాల నగర పంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య ప్రకటిస్తూనే.. రైతు లు పంటల సాగుకు వినియోగించవద్దని ఆదే శించారు. వేసవికాలం మరో మూడు నెలలు ఉండగానే ప్రసుత్తం చలివాగు డ్యాం వద్ద నీరు అడుగంటి 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదు. చలివాగు ఒడ్డున ఉన్న వ్యవ సాయ భూములకు రబీ సీజన్‌లో నీటిని వినియోగించకూడదు. కానీ రైతులు దొంగ చాటున మోటార్ల ద్వారా నీటిచౌర్యం చేస్తూ పంటలను పండిస్తున్నారు. పట్టణ ప్రజలకు చలివాగు తప్పా మరో ప్రత్యామ్నాయం లేకపో వడంతో ప్రతి వేసవిలో తాగు నీటి ఎద్దడి సమస్య నెలకొంటుంది. ఇప్పటికే వారానికి మూడు రోజులకోసారి నీటిని పంపిణీ చేస్తూ నగర పంచాయతీ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. పంట పొలాలకు నీరు వాడొద్దని నగర పంచాయతీ అధికారులు హెచ్చరించినా రైతులు వినకుండా ఇప్పటికే 300 ఎకరాల వరి పంటసాగుకు సిద్ధమా య్యారు. దీంతో వేసవికి ముందే పట్టణ ప్రజలకు తాగు నీటి కటకట తప్పడం లేదు.

వారం రోజుల్లో పెద్దచెరువు నీటి విడుదల..

చలివాగు చెక్‌డ్యామ్‌లో నీరు అడుగంటి పోవ డంతో పరకాల పెద్ద చెరువు నుంచి నీటిని పంపిణీ చేయాలని నగర పంచాయతీ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమా చారం. 10 రోజుల క్రితం చలివాగు ప్రాజెక్ట్ నీటిని స్పీకర్ సిరికొండ మధుసదనాచారి విడుదల చేసినప్పటికీ ఆ నీటిని కాల్వ ద్వారా రేగొండ, శాయంపేట మండలాలోని గ్రామాల శివారులోని పంటపొలాలకు వినియోగించు కోవడానికి మళ్లీస్తున్నారు. చుక్క నీరు ప్రాజెక్ట్ నుంచి పరకాల చలివాగు డ్యామ్ చేరుకోవడం లేదు. దీంతో పరకాల పెద్ద చెరువు నుంచి వారం రోజుల్లో నీటిని పంపిణీ చేయాలని ఆలోచన చేస్తున్నారు. పెద్దచెరువు కింద తైబందీ ఖరారు చేయకూడదని రెవెన్యూ అధికారులను కోరారు.

ముందస్తు చర్యలు తీసుకుంటాం..



రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసకుంటున్నాం. విద్యుత్ శాఖ, నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించి చలివాగు, పెద్ద చెరువు పరివాహక రైతుల రెండో పంట(రబీ)కు నీటిని వినియోగించకుండా చర్య లు తీసుకుంటున్నాం. ఆదేశాలను ధిక్కరించే వారిపై శాఖాపర మైన చర్యలు తీసుకోవాలని కోరాం. రైతులు పట్టణ ప్రజల అవ సరాలను గుర్తించి నగర పంచాయతీకి సహకరించాలి.

- ఇసంపల్లి జోనా, పరకాల నగర పంచాయతీ కమిషనర్

‘డబుల్’ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

- గుడిసెలు వేసేందుకు ప్రయత్నించిన దళితులు
- అడ్డుకున్న అధికారులు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్ఐ శ్రీనివాసరావు

వర్ధన్నపేట: నిరుపేద లబ్ధిదారులకు డబుల్‌బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వర్ధన్నపేటలోని ప్రభుత్వ స్థలంలో దళితులు గడిసెలు వేయడానికి శుక్రవారం యత్నించారు. వివరాల్లోకి వెళితే.. వర్ధన్నపేట ఎస్సీ కాలనీ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో దళితులకు 2007లో భూ కేటాయింపు చేసి, పట్టాలు అందించారు. ఇళ్ల నిర్మాణం చేయకపో వడంతో సంబధిత స్థలంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించాలని రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. కాగా, ప్రభుత్వం స్థలంలో నిర్మించే ఇళ్లలో దళితులకు ప్రాధా న్యత కల్పించాలని కోరుతూ గుడిసెలు వేయ డానికి యత్నించారు. ఈ సమాచారం తెలుసు కన్న వర్ధన్నపేట ఆర్ఐ శ్రీనివాసరావు సంఘ టన స్థలానికి చేరుకొని లబ్ధిదారులను బుజ్జగిం చారు. ఎమ్మెల్యే రమేష్ ఆదేశాల మేరకు తొలివిడతలో నిరుపేద దళితులకు ప్రాధాన్యత తోనే ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇవ్వ డంతో లబ్ధిదారులు వెనుదిరిగారు.

ప్రజా సంక్షేమమే జీవిత లక్ష్యం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి(నర్సంపేట): ప్రజా సంక్షేమమే జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని నారక్కపేటలో మార్కాండేయ పరపతి సంఘం కమ్యూనిటీ హాల్, రుద్రగూడెంలో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేసి పను లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు హింగె మురళీధర్, మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెంతల కొంరారెడ్డి, జిల్లా నాయకులు వక్కల చంద్ర మౌళి, జిల్లా మునేందర్, నాగంపెల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి(నర్సంపేట): గ్రామీణ ప్రాంతాల లోని నిరుపేద మహిళలను డ్వాక్రా స్వయం సహాయక సంఘాల పేరుతో లక్ష్యాధికారు లను చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గుడ్డెలుగులపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆ యన మాట్లాడారు. డ్వాక్రా స్వయం సహా యక సంఘాల వారు తీసుకున్న రుణానికి పావళా వడ్డీ ప్రవేశపెట్టి ఎందరో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించామన్నా రు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్య క్షురాలు లలిత, గ్రామ అధ్యక్షుడు తొర్రూరు భిక్షపతి, మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస రెడ్డి, లంకా మురళి పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట(నర్సంపేట): కాంగ్రెస్ ప్రభు త్వంలోనే ప్రజలకు మేలైన పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో గురువారం రాత్రి పలు పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దాగాకోరు, మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెడుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్క అశోక్, జెడ్పీటీసీ సభ్యుడు జున్నూతుల రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ మొగిళి వెంకట్‌రెడ్డి, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కర్ణాటి పార్వ తమ్మ, గుజ్జుల బాబురావు, రాజేశేఖర్, మధు తదితరులు ఉన్నారు.

మతోన్మాద దాడులను తిప్పికొట్టాలి

నర్సంపేట:దేశంలో మతోన్మాదుల దాడులను తిప్పికొట్టడానికి యువత ముందుకు సాగాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లఖాద్రి అన్నారు. పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాల లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రూరల్ జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ దాడులను తిప్పికొట్టడానికి ఏఐఎస్ఎఫ్ కూడా నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 6,7 తేదీల్లో అర్బన్ జిల్లాలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో జరగబోయే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలకు యువత అధిక సంఖ్యలో తర లిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శివరామకృష్ణ, జిల్లా కార్యదర్శి దిడ్డి పార్థసారధి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు నరేష్, సాగర్, శ్రీకాంత్, అనిల్, గణేష్, నవీన్ పాల్గొన్నారు.

వ్యవసాయ భూములను పరిశీలించిన జేసీ



రైతులతో మాట్లాడుతున్న జేసీ హరిత

నెక్కొండ(నర్సంపేట): మండలంలోని దీక్ష కుంట గ్రామంలో ల్యాండ్ పర్చేస్ స్కీం కింద ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు రైతులు సిద్ధం చేసిన వ్యవసాయ భూము లను జేసీ ముండ్రాతి హరిత శుక్రవారం పరిశీలించారు. దీక్షకుంట గ్రామానికి చెందిన 15 మంది రైతులకు సంబంధిం చిన 24 ఎకరాల వ్యవసాయ భూములను కొనుగోలు చేసేందుకు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్, తహసీల్దార్ బి.విశ్వనారాయణ, సర్పంచ్ పులి ప్రసాద్, సర్వేయర్ రాజేశ్వర్, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, ఏఆర్ఐ రమేష్, వీఆర్వో రమేష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్‌కుమార్



వర్ధన్నపేట: పర్వత గిరి ఎంపీడీఓగా చక్రాల సంతోష్‌కు మార్ బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా కొడకండ్లలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సంతోష్‌కుమార్ ప్రభుత్వ ఆదేశాలను సారం ఇటీవల రిలీవ్ అయ్యారు. దీంతో శుక్రవారం పర్వతగిరి ఎంపీడీఓగా బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృ ద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.

సాంకేతిక విద్యపై విద్యార్థులు పట్టు సాధించాలి



మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

నర్సంపేటరూరల్: సాంకేతిక విద్యపై విద్యార్థులు పట్టు సాధించి, ఆయా రంగాల్లో రాణించాలని బాలాజీ విద్యాసం స్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, టెక్నోక్రాఫ్ట్ డిజైన్ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్ అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నె పల్లి గ్రామ శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో వీఎల్ఎస్ఐ ఫ్రంట్ ఎండ్ డిజైన్‌పై రెండురోజుల అవగాహన సద స్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య జీవితంలో వాడే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎలక్ట్రానిక్ చిప్స్‌తోనే నడుస్తున్నాయని, అలాంటి చిప్స్ ఎలా తయారు చేస్తారో తెలుసు కోవడం ప్రతి ఎలక్ట్రానిక్ విద్యార్థికి అవస రమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్, ఏఓ సురేష్ ఉన్నారు.

శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

(Dwaraka) https://t.me/telugudailynews

అరచేతిలో అంతర్జాల మార్కెటింగ్

- నెట్టింటి నుంచి అన్ని వస్తువుల కొనుగోలు
- అందుబాటులో పలు కంపెనీల సేవలు
- సద్వినియోగం చేసుకుంటున్న అన్ని వర్గాల ప్రజలు
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఆన్‌లైన్ షాపింగ్

ఆన్‌లైన్ అంగడి



నేటి ఆధునిక కాలంలో టెక్నాలజీ కొంత పుంతలు తొక్కుతోంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు అన్ని వర్గాల ప్రజలకు 'ఆన్‌లైన్' లో సేవలందిస్తోంది. పుస్తకాలు, పెన్నులు, మొబైల్స్, టీవీలు, ఫ్రిజ్‌లు.. ఇలా ఒకటే మిటి సగటు మానవుడికి సూపర్ మార్కెట్‌లో లభించే అన్ని సరుకులు నెట్టింటి నుంచే ఇంటికి చకాచకా చేరువేస్తున్నాయి. సమయం, డబ్బును ఆదా చేస్తూ అద్భు తమైన డిస్కౌంట్ ఆఫర్లతో ఆన్‌లైన్ అంగడి దూసుకెళ్తోంది. అమేజాన్, ఇండియా బైస్ లాంటి సంస్థలు ఏకంగా రిటైల్ ఔట్ లెట్లను వరంగల్ నగరంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు సేవలందిస్తూ అన్ని వర్గాల మన్ననలు పొందుతున్నాయి.

-కాజీపేట అర్బన్

మీకు మీరే బాస్..



కాసింత నెట్ ఉపయోగంపై అవగాహన ఆన్‌లైన్ బుకింగ్ చేసే నా లెడ్జ్ పెంచుకుంటే చా లు.. మీ తీరిక సమయంలో పనిచేస్తూ మీకు మీరే బాస్‌గా వ్యవహరించవచ్చు. నేను బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ కాలేజీకి వెళ్లి వచ్చిన అనంతరం ఆన్‌లైన్ షాపింగ్ సేవలందిస్తున్నాను.అమేజాన్‌లోని ఆరుకోట్ల వస్తువులను ఆర్డర్లపై అందిస్తున్నాం. ఆర్డర్ కొరకు ఖిలా వరంగల్‌లోని ఇండియా బైస్ స్టోర్‌కు లేదా వాట్సప్ 9000423849 కు ఆర్డర్ ఇస్తే చాలు వస్తువులను అందిస్తాం.

-లావుడ్యా రాజేష్, ఇండియా బైస్ వరంగల్ స్టోర్ ఓనర్





కస్టమర్‌కు వస్తువులు అందజేస్తున్న డీలర్

మోసాలకు చెక్..

ఆన్‌లైన్‌లో నచ్చిన వస్తువులను ఆర్డర్ చేసి ఇంటికి వచ్చాక డబ్బులు చెల్లించడం లేదా డెబిట్ కార్డుతో ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయడం మరో పద్ధతిని అందిస్తుంది ఆన్‌లైన్ షాపింగ్. డబ్బులు చెల్లించిన తర్వాత మాత్రమే పార్సిల్‌లోని వస్తువులను చూసే అవకాశాన్ని కల్పించడంతో ఆన్‌లైన్ షాపింగ్‌మాల్‌లో అక్రమార్కులు మోసాలకు పాలపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో విలువైన వస్తువులకు బదులు రాళ్లు, ఇటుకలు, పిల్లల వస్తువులు లేదా సబ్బులు దర్శనమిచ్చి ఆన్‌లైన్ షాపింగ్ చేసినవారికి షాక్ ఇస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ షాపింగ్ అంటే జంకుతున్నారు. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు రిటేల్ ఔట్‌లెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇచ్చిన వస్తువులను చెక్‌చేసుకుని కొనుగోలు చేసుకునే సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అదేవిధంగా వస్తువులను మార్పిడి, నగదు వాపస్ అందిస్తున్నాయి. దీంతో ఆన్‌లైన్ షాపింగ్ అంటే విశ్వసనీయతకు మారుపేరు కల్పిస్తున్నారు.



వరంగల్‌లో అమేజాన్ ఔట్‌లెట్ సర్వీస్‌సెంటర్

గ్రామీణ ప్రాంతాలకు ఆన్‌లైన్ షాపింగ్..

ఆన్‌లైన్ షాపింగ్ అంటే కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం అనే మాటను మరిపించేలా గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. అమేజాన్ లాంటి కంపెనీ నిరుద్యోగులతో మమేకమై అమేజాన్ లింక్ పేరిట డీలర్‌షిప్ అందిస్తూ మారుమూల గ్రామాల్లో సైతం సేవలందించేందుకు కృషి చేస్తోంది. అదే



విధంగా యువతకు స్ఫూర్తినందిస్తూ గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వస్తువులను అందించేందుకు ఆన్‌లైన్ షాపింగ్‌లో నూతన ఒరవడికి నాంది పలుకుతూ ఇండియా బైస్ అనే పేరిట సంస్థను స్థాపించి అమేజాన్, వైడర్, హోల్‌సేల్, వన్ ఎంజీ పేరిట మెడిసిన్స్‌ను సైతం ఆన్‌లైన్ షాపింగ్‌లో అందజేస్తున్నాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ షాపింగ్ అందుబాటులోకి వచ్చింది.

నిరుద్యోగులకు ఉపాధి..

ఆన్‌లైన్ షాపింగ్‌తో సమయం, డబ్బు ఆదా అవుతుండగా మరో వైపు దీని ద్వారా నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారు. అమేజాన్ సంస్థ లింక్ పేరిట తమకు గ్రామాల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని సేవలందిస్తూ వస్తువుల అమ్మకాలపై కమీషన్లు అందిస్తోంది. కరీంనగర్‌కు చెందిన స్నేహిత్, ఖమ్మంకు చెందిన యశ్వంత్, సిద్ధార్థ, ముగ్గురు మిత్రులు స్టార్టప్ ఐడియాతో ప్రారంభించిన ఇండియా బైస్ అనే సంస్థ ద్వార ఏజెంట్లను ఎంపిక చేసుకుని గ్రామీణ ప్రాంతాలకు ఆన్‌లైన్ షాపింగ్ సేవలను అందిస్తూనే ఏజెంట్లకు (డీలర్లు) ఆకర్షణీయమైన కమీషన్ అందిస్తున్నారు. తీరిక సమయంలో కేవలం నామమాత్రపు పెట్టుబడితో స్వయం ఉపాధిగా రూపకల్పన చేసుకుని నెలసరి కమీషన్ రూపంలో వేతనాలు పొందుతున్నారు.



ఆసక్తి కనబరుస్తున్నారు..



ఉత్తర దక్షిణ భారతానికి వారధిగా నిలుస్తున్న కాజీపేటలో ఆమేజాన్ లింక్ స్టోర్‌లో షాపింగ్‌కు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎలాంటి ప్రత్యేక శిక్షణ అవసరం లేకుండా కేవలం ఒక కంప్యూటర్, నెట్ ఉంటే చాలు ప్రతి ఒక్కరు ఆమేజాన్ లింక్‌తో ఒప్పందం కుదుర్చుకుంటే చాలు ఉపాధి పొందవచ్చు. కస్టమర్ సర్వీస్ చార్జీలు తీసుకోవడం లేదు. వివిధ వస్తువులపై వచ్చే కమీషన్ చాలా బాగుంది. నేరుగా రిటైల్ స్టోర్‌కు వచ్చిన లేదా, ఆర్డర్ కొరకు వాట్సాప్ నంబర్ 9160351230, కాజీపేట మేయిన్ రోడ్డు వద్దకు విచ్చేసినా సేవలందిస్తాం.

-స్వాతి, అమేజాన్ లింక్ ఓనర్, కాజీపేట

(Dwaraka) https://t.me/telugudailynews



మూడో కన్ను



పోలీసు క్యాంపులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం



మేడారంలో ప్రధాన కూడలి హైమాస్ట్ లైట్ స్తంభానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

- మేడారంలో 300 సీసీ కెమెరాల ఏర్పాటు
- జాతరలో అడుగడుగునా నిఘా
- భక్తుల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి
- పర్యవేక్షణకు కంట్రోల్ రూం
- ఫుటేజీలు చూసేందుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్లు

ఎస్ఎస్ తాడ్వాయి:

మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరలో భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కోటి మందికిపైగా భక్తులు హాజరయ్యే ఈ జాతరలో శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసులను రాష్ట్ర నలుమూలల నుంచి రప్పించి మోహరించినప్పటికీ నిఘా కొరవడుతోంది. అందుకే ఈ సారి దొంగతనాలతోపాటు ట్రాఫిక్ నియంత్రణకు మేడారంవ్యాప్తంగా 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటి పనితీరు మెరుగ్గా ఉండేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఐపీఎల్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.

పోలీస్ సేవలే కీలకం..

జాతరలో పోలీసుల సేవలే కీలకం. మహాజాతర సమయంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌తోపాటు అనేక ప్రైవేట్ నెట్‌వర్క్ సేవలు జాతరలో అందుబాటులోకి వస్తున్నప్పటికీ జాతర నాలుగు రోజులు లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో సిగ్నల్ ఫ్రీక్వెన్సీ తగ్గిపోయి సిగ్నల్ అంతరాయంతో సమాచార వ్యవస్థ స్తంభించిపోతోంది. దీంతో పోలీసుల మధ్య కూడా సమన్వయం కొరవడి భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను నియంత్రించడంలో ఇబ్బందులు పడుతున్నారు. నిఘా కెమెరాల ఏర్పాటు ద్వారా భక్తులు ఇబ్బందులు పడే ప్రదేశాలు, తొక్కిసలాటలాంటి ఘటనలు, ట్రాఫిక్ జామ్ జరిగే ప్రాంతాలను ఎప్పటికప్పుడు గుర్తించి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టే అవకాశముంది.

పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు

జాతరలో భక్తుల రద్దీని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేందుకు పోలీస్ క్యాంపులో ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. చెక్కతో తాత్కాలికంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. ఈ రూమ్‌లో సీసీ పుటేజీలు పరిశీలించేందుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

భక్తులకు పెరుగనున్న భద్రత

జాతరలో పోలీసు శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలతో లక్షలాది మంది భక్తులకు మరింత భద్రత పెరుగనుంది. మేడారం జాతరలో ప్రధాన కూడళ్లతో పాటు జంపన్నవాగు, ఊరట్టం, చిలకల గట్టు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం స్థూపం, నార్లాపూర్ చెక్ పోస్టు, నార్లాపూర్ చింతల క్రాస్‌రోడ్డు, తదితర పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేగాక పస్రా జంక్షన్‌లో, తాడ్వాయి ఆర్చ్ వద్ద కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ఈ సారి మహాజాతర పోలీసుశాఖ గుప్పిట్లోకి వెళ్లనుంది.

జాతర ముందే మొక్కులు

సమ్మక్కకు మొక్కులు చెల్లించేందుకు పోటీ పడుతున్న భక్తులు



ఎస్ఎస్‌తాడ్వాయి: మహా జాతరకు ఇంకా 24 రోజుల సమయం ఉన్నప్పటికీ భక్తులు మందస్తు మొక్కులు చెల్లిస్తూనే ఉన్నారు. శుక్రవారం ఉమ్మడి జిల్లాతోపాటు పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి దేవతలను దర్శించుకున్నారు. తొలుత జంపన్నవాగు స్నాన ఘట్టాలపై ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేశారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయానికి చేరుకుని సమ్మక్క- సారలమ్మకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం (బెల్లం), ఒడిబియ్యం, చీరసారె, గాజులు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తర్వాత దేవతలకు కోళ్లు, యాటలను జడత పట్టారు. అనంతరం చెట్ల కింద వంటావార్పు చేసుకుని సందడి చేశారు. పస్రా సీఐ బలాజీ, తాడ్వాయి ఎస్సై కరుణాకర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు భక్తులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ చర్యలు తీసుకున్నారు.



దేవతలను దర్శించుకునేందుకు వచ్చిన తాండూరుకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



బంగారంతో వెళ్తున్న భక్తులు



యాటను జడత పడుతున్న భక్తులు

అమ్మల ఆశీస్సుల కోసం..

వరాలిచ్చే వనదేవతల ఆశీస్సుల కోసం మొక్కులు సమర్పించేందుకు నూతన దంపతులు ప్రభు, శృతి మేడారం వచ్చారు. ఆ దంపతులను 'సాక్షి' పలకరించింది. సిద్ధిపేటకు చెందిన ప్రభు న్యూజిలాండ్‌లో బార్ ఫుడ్ రెస్టారెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. గతేడాది నవంబర్ నెలలో వివాహం జరిగిందని తెలిపారు. రెండురోజుల్లో తిరిగి న్యూజిలాండ్‌కు వెళ్తున్న క్రమంలో కుటుంబ సమేతంగా కలిసి దేవతలకు మొక్కు చెల్లించారు. తమ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని తల్లులను మొక్కుకున్నామని నూతన దంపతులు తెలిపారు.



మొక్కు చెల్లించేందుకు వెళ్తున్న నూతన దంపతులు

గుడుంబా నివారణకు ప్రత్యేక చర్యలు



మేడారంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో గుడుంబా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు. డీటీఎఫ్ సీఐ కరణ్‌చందర్, ములుగు సీఐ సుధాకర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ కిషోర్‌బాబు, ఎస్సైలతో కలిసి ఆయన శుక్రవారం మేడారంలోని బెల్లం దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో బెల్లం అమ్మవార్ల మొక్కు కోసం భక్తులకు మాత్రమే విక్రయించాలని సూచించారు. భక్తులకు విక్రయించినట్లు రశీదులు ఇవ్వాలన్నారు. రోజు కు ఎన్ని క్వింటాళ బెల్లం భక్తులకు విక్రయిస్తున్నారు, ఎన్ని క్వింటాళ్ల బెల్లం నిల్వ ఉందనే విషయాన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులకు తెలియపర్చాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై నిర్వహిస్తున్న దాడుల్లో పసుపు, కుంకుమలు ఉన్న బెల్లం బుట్టలు లభిస్తున్నాయన్నారు. జాతరలో ఎక్సైజ్‌శాఖ అనుమతి లేకుండా విచ్చలవిడిగా బెల్లం దుకాణాలు ఏర్పాటు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ, నాటు సారా నివారణపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు.

నేడు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

హన్మకొండ: వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ఎస్. విజయ్‌గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు హన్మకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో సర్వసభ్య సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.


ఇద్దరు ఏసీటీఓల బదిలీ

కరీమాబాద్: హన్మకొండ హంటర్‌రోడ్డులోని సీటీఓ కార్యాయంలో ఏసీటీఓలుగా పనిచేస్తున్న పద్మజ, సునీత.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. కొంతకాలంగా వీరిద్దరూ తమ మాతృ ప్రాంతానికి బదిలీ చేయాలని కోరడంతో ప్రభుత్వం అంగీకరించినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా పద్మజ స్థానంలో ఏసీటీఓ శరత్ వస్తున్నట్లు సమాచారం.

నేడు ఎపిఫని చర్చి ఆవిర్భావ వేడుకలు

డోర్నకల్: డోర్నకల్‌లోని ప్రసిద్ధి గాంచిన ఎపిఫని చర్చిలో శనివారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. 1915 జనవరి 15న ఎపిఫని ప్రత్యక్ష దేవాలయ నిర్మాణాన్ని ప్రారంభించి 1939 జనవరి 6న ప్రారంభించారు. సర్వమత సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తూ నిర్మించిన ఈ ఎపిఫని దేవాలయం అద్భుత కట్టడంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. డోర్నకల్ అధ్యక్ష మండల పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ వాడపల్లి ప్రసాదరావు నేతృత్వంలో ఆలయ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు శుభాకాంక్షలు



ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న గోపాల్‌రావు

హన్మకొండ: జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావును టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు కలిశారు. ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇరిగేషన్ పవర్ (సీబీఐపీ) అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం హైద రాబాద్‌లోని విద్యుత్ సౌధలో ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్‌రావు మాట్లాడుతూ ట్రాన్స్‌కో సీఎండీకి ఈ అవార్డు దక్కడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్ చొరవతో తెలంగాణలో విద్యుత్ తలసరి వినియోగం జాతీయ సగటు వినియోగాన్ని మించి, ఎలాంటి అవాంతరాలు లేకుండా దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినందుకు గర్వకారణంగా ఉందన్నారు.

కన్నీటి గాథ

కూలి పనులకు వెళ్లేనే పూట గడిచే ఆ నిరుపేద కుటుంబాన్ని విధి వెంటాడింది. కుటుంబంలో అందరికీ సపర్యలు చేసే ఇల్లాలికి మాయదారి జబ్బు వచ్చింది. ఒకటి కాదు..రెండు కాదు.. ఏకంగా ఆరేళ్లపాటు అంతుచిక్కని వ్యాధితో ఆమె విలవిల్లాడుతోంది. రోజంతా కష్టపడి సంపాదించిన కూలి డబ్బులు భార్యకు మందులు, పిల్లల చదువులకు సరిపోక ఆ కుటుంబం పడే వేదన అంతాఇంతా కాదు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని అమీనాపురానికి చెందిన రమ కన్నీటి గాథ ఇదీ..

- కేసముద్రం



మంచానికే పరిమితమైన రమ



పేద బిడ్డకు పెద్ద జబ్బు

- అంతుచిక్కని వ్యాధితో బాధ పడుతున్న రమ
- కాళ్లు చచ్చుబడి మంచానికే పరిమితం
- ఆరేళ్లుగా నరకయాతన
- కూలిపని చేస్తూ భార్య, పిల్లలను పోషిస్తున్న భర్త
- దాతలు ఆదుకోవాలని వేడుకోలు

గ్రామానికి చెందిన మట్టె ఉపేందర్, రమకు 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఈ దంపతులకు కుమారుడు వినయ్, కుమార్తె శిరీష ఉన్నారు. భార్యాభర్తలిద్దరూ కూలి పనికి వెళ్తూ పిల్లల్ని చదివిస్తున్నారు. సాఫీగా సాగుతున్న వారి కుటుంబాన్ని మాయదారి జబ్బు శాపంగా పరిణమించింది. రమ అనారోగ్యానికి గురికాగా, ఆమెను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మందులు వాడినా ఫలితం లేకపోయింది. చికిత్స కోసం పలు మార్లు ఆస్పత్రులను ఆశ్రయించారు. అప్పటికే చేతిలో ఉన్న డబ్బులతోపాటు, అప్పులు చేసి వైద్యం కోసం ఖర్చుపెట్టారు. ఇప్పటివరకు సుమారు రూ.2లక్షల వరకు డబ్బులను వెచ్చించినప్పటికీ జబ్బు ఏమాత్రం కుదుట పడలేదు. పైగా వ్యాధి తగ్గకపోగా రెండు కాళ్లు చచ్చుబడడంతో నడవలేని పరిస్థితితో రమ మంచం పట్టింది. క్రమక్రమంగా ఆమె ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. కొంత మంది వైద్యులు బోన్ టీబీ అని పేర్కొనగా, మరికొందరు ఆ వ్యాధి గురించి స్పష్టంగా చెప్పలేకపోతున్నట్లు బాధితులు తెలిపారు.

చివరకు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా స్కానింగ్ తీసి, మందులు ఇచ్చారు. జబ్బు ముదిరిందని మందులు వాడాలని చెప్పడంతో ఇంటికి చేరుకున్నారు. ఇలా ఆరేళ్లుగా ఇంట్లోనే రమ మంచానికే పరిమితమైంది. భర్త ఉపేందర్ రమకు అన్ని విధాలుగా సపర్యలు చేస్తూ, కుమారుడిని ఇంటర్మీడియట్, కూతురిని కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్ఎస్‌లో ఎనిమిదో తరగతి చదివిస్తున్నాడు. ఉపేందర్ మండల కేంద్రంలోని ఇనుప సామగ్రి కొట్టులో పనిచేస్తూ.. ప్రతిరోజు వచ్చే రూ.180 కూలి డబ్బు లతో కుటుంబసభ్యులను పోషిస్తున్నాడు. చేతిలో డబ్బులు లేకపోవడంతో దగ్గరలోని ఆస్పత్రుల్లో ఇచ్చే మందులు వాడుతున్నారు. పేదరికంలో మగ్గుతున్న ఆ కుటుంబానికి వచ్చిన కష్టాన్ని చూస్తే.. అందరి హృదయాలు బరువెక్కక మానవు. ఇక ప్రతిరోజు ఆ ఇల్లాలు పడే నరకయాతన చూసి.. కుటుంబ సభ్యులు కన్నీళ్లను దిగమింగుకుంటూ జీవితా న్ని నెట్టుకొస్తున్నారు. మనసున్న దాతలు ఎవరైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉ పేందర్, కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేసీఆర్

- నామినేషన్‌పై మేడారం జాతర పనులు ఇవ్వనందుకే కలెక్టర్ మురళి బదిలీ
- రాచరికపు పాలనను మరిపిస్తున్న టీఆర్ఎస్ నేతలు
- టీపీపీసీ అధికార ప్రతినిధి వెంకటరమణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

వరంగల్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉంటున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. హన్మకొండలోని వడ్డేపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడారం మహాజాతర మరో 25 రోజుల్లో ప్రారంభమవుతున్నప్పటికీ.. పనులను పర్యవేక్షించడానికి అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఉన్నతాధికారులకు తీరక లేకుండా పోయిందా అని ప్రశ్నించారు. సమర్థవంతుడిగా పేరుతెచ్చుకున్న కలెక్టర్ మురళిని ఆర్కియాలజీ శాఖలో నియమించడం కక్ష సాధింపు చర్యేనని అన్నారు. అధికార పార్టీకి చెందిన మహబూబాబాద్, జనగామ ఎమ్మెల్యేలు బానోతు శంకర్‌నాయక్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అక్రమాలు, అవినీతిని బట్టబయలు చేసినందుకే అక్కడి కలెక్టర్లను బదిలీ చేసి, వారిని ప్రాధాన్యత లేని నియమించారని విమర్శించారు. టీఆర్ఎస్ కార్యకర్తల మాట వినకుంటే.. బదిలీ చేయించడం సర్వసాధారణమైపోయిందన్నారు. ఎమ్మెల్యేల సిఫారసులతోనే సీఐలు, ఎస్సైల పోస్టులు భర్తీ అవుతుండడంతో న్యాయవ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోతోందని తెలిపారు. హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు నిత్యం చోటు చేసుకుంటున్నాయన్నారు. నిజాయతీ గల అధికారిగా పేరు తెచ్చుకున్న మహేందర్‌రెడ్డి డీజీపీగా ఉన్నందున సమర్థులైన పోలీసులకు మంచి పోస్టింగ్‌లు ఇస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ధర్నా చేస్తే మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడంతోనే సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేకి అన్న విషయం స్పష్టమైందని ఆరోపించారు

మేడారం జాతరకు రాహుల్‌గాంధీ..

మేడారం జాతరకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని తీసుకొచ్చేందుకు పీసీసీ నేతలు కృషి చేస్తున్నారని, తెలిపారు. జాతర పర్యవేక్షణ కోసం కలెక్టర్ మరళిని అక్కడే కొనసాగించాలని లేకుంటే సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, గండ్ర జ్యోతి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: ఆర్టీసీ కార్మికులపై యాజమాన్యం, ప్రభుత్వం మొండి వైఖరి వీడి సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ వరంగల్ రీజియన్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి సీహెచ్.యాకస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండలోని జిల్లా బస్‌స్టేషన్‌లో ధర్నా పోస్టర్లను ఆవిష్కరించి మాటాడారు. 2017 ఏప్రిల్ నుంచి వేతన సవరణ జరుగాల్సి ఉండగా ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటివరకు స్పందించడం లేదన్నారు.కార్మికులపై పనిభారం మోపుతుంటే నిలువరించాల్సిన గుర్తింపు యూనియన్ ఆందోళనల పేరుతో కాలం వెల్లదీస్తోందని ఆరోపించారు. వేతన సవరణ చేసి 2017 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తింపజేయాలని, అలవెన్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం కలిగించే సర్క్యులర్ నంబర్ ఒకటిని రద్దు చేయాలన్నారు. యాజమాన్యం ముందుంచిన 16 డిమాండ్ల సాధనకు ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని బస్‌భవన్ ఎదుట భారీ ఎత్తున ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఎన్ఎంయూ నాయకులు కేడీ.రెడ్డి, జగ్గయ్య, ప్రసాద్, యాకూబ్, జీకే.స్వామి పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews





గల్ఫ్‌లో 87,64,829 మంది భారతీయులు

గల్ఫ్ దేశాల సహకారమండలిలోని (గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ –జీసీసీ) ఆరు దేశాలలో ప్రవాస భారతీయుల జనాభా 87 లక్షల 64 వేల 829కు చేరిందని లోక్ సభలో జితేంద్ర చౌదరి అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ డిసెంబరు 27న లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సౌదీ అరేబియాలో 32,53,901 మంది, యూఏఈలో 28 లక్షలు, కువైట్‌లో 9,17,970, ఒమన్‌లో 7,83,040, ఖతార్‌లో 6.97 లక్షలు, బహరేన్‌లో 3,12,918 మంది ప్రవాస భారతీయులు ఉన్నారని తెలిపారు. ఆరు గల్ఫ్ దేశాలలో 11,774 మంది భారత సంతతి ప్రజలు ఉన్నట్టు చెప్పారు. ప్రపంచంలోని 208 దేశాలలో ఎన్నారైలు, పీఐఓలు కలిపి 3 కోట్ల 12 లక్షల 33 వేల 234 మంది భారత ప్రవాసులున్నారని ప్రకటించారు. ఇందులో కోటి 33 లక్షల 27 వేల 438 మంది ప్రవాస భారతీయులు, కోటి 79లక్షల 5వేల 796 మంది భారత సంతతి ప్రజలు ఉన్నారని వివరించారు.

ప్రవాసీ భారతీయ దివస్‌కు భారత సంతతి పార్లమెంటేరియన్లు

జనవరి 9న ఢిల్లీలో నిర్వహించనున్న ప్రవాసీ భారతీయ దివస్‌కు ప్రపంచంలోని వివిధ దేశాలలో ఉన్న భారత సంతతికి చెందిన 285 మంది పార్లమెంటేరియన్లను భారత ప్రభుత్వం ఆహ్వానించింది. ఇప్పటివరకు 125 మంది పార్లమెంటేరియన్లు తమ సమ్మతిని తెలియజేశారని విదేశాంగ శాఖలోని ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వర్ మూలే తెలిపారు. భారత ప్రభుత్వం దౌత్యాన్ని ప్రజాపక్షం చేసిందని, భారత సంతతితో పరస్పరం అభిప్రాయాలను పంచుకోవడం, మాతృభూమితో వారి బంధాన్ని దృఢపరచడం తమ లక్ష్యమని అయన అన్నారు. విదేశాల్లోని భారతీయుల కోసం తక్షణం స్పందించే ఆన్‌లైన్ వ్యవస్థ 'మదద్' (కాన్సులర్ సర్వీసెస్ మేనేజ్‌మెంట్ సిస్టం) ద్వారా 26 వేల ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో 21 వేలు పరిష్కరించామని వివరించారు.

ఖతార్‌లో ఎన్నారైలకు దౌత్య సేవలు

ఖతార్ దేశ రాజధాని దోహాలోని ఇండియన్ ఎంబసీ (భారత దౌత్య కార్యాలయం) అధికారులు ఈనెల 12న శుక్రవారం అల్ బనూష్ క్లబ్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాన్సులర్ క్యాంపు (దౌత్య సేవల శిబిరం) నిర్వహిస్తారు. ఎన్నారైలు వారి పాస్‌పోర్ట్, దౌత్య సంబంధ సేవలు గురించి, వేతనాలు తదితర సమస్యల గురించి అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు ఎంబసీ హెల్ప్‌లైన్ నంబర్ **+97455808254** ఇ–మెయిల్: labour.doha@mea.gov.inకు సంప్రదించవచ్చు.

సౌదీలో 'ప్రవాసీ ప్రజావాణి'

సౌదీ అరేబియాలోని జిద్దా ఇండియన్ కాన్సులేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 12న శుక్రవారం 'కాన్సులేట్ ఎట్ యువర్ డోర్' (మీ ముంగిట్లోకి దౌత్య కార్యాలయం) కార్యక్రమాన్ని భారత దౌత్య అధికారులు నిర్వహిస్తున్నారు. అభాలోని ఖమీస్ ముషాయిత్‌లో 054 6722909, మక్కాలోని ఇండియన్ హజ్ మిషన్‌లో 012 5603580, నజరాన్‌లో 017 5221949 నంబర్లలో సంప్రదించవచ్చు.

సేకరణ: మంద భీంరెడ్డి, అధ్యక్షులు, ప్రవాసీ మిత్ర

నిర్దిష్ట విధానం కావాలి

- శిక్షణ లేక కూలీలుగా వెళ్తున్న యువత
- సరైన ఉపాధి దొరకక అఘాయిత్యాలు
- కేరళ తరహా విధానం రూపొందించాలి
- వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు

ఉపాధి వేటలో ఎడారి దేశాల బాటపడుతున్న నిరుద్యోగ యువత కొందరు నకిలీ ఏజంట్ల చేతుల్లో మోసపోయి నష్టపోతుంటే.. మరికొందరు జీతాలు సరిగా రాక.. అప్పులు తీరక.. అనారోగ్య కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. ఇక్కడి నుంచి వెళ్లేవారికి స్కిల్ డెవలప్‌మెంట్ లేకపోవడంతో ఎక్కువ శాతం కూలీ పనులే చేస్తున్నారని అన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రంగా పోరాటాలు చేస్తున్న నర్సింహనాయుడు తన అభిప్రాయాలను 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

- కొండవీటి సురేష్‌కుమార్, ఆర్మూర్


కోటపాటి నర్సింహనాయుడు

గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్తాన్, ఇజ్రాయిల్, సింగపూర్, మలేసియా తదితర దేశాలకు తెలంగాణ నుంచి యువత ఉపాధి కోసం వెళ్తున్నారు. కానీ నిరక్షరాస్యులు, శిక్షణ లేనివారు కావడంతో 90 శాతం మంది కూలీలుగానే వెళ్తున్నారు. కేరళ రాష్ట్రీయులు మాత్రం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు పూర్తి చేసుకొని గల్ఫ్ దేశాలకు వెళ్లడంతో మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. మనవారికి సరైన శిక్షణ లేక పనులు సరిగా దొరకడం లేదు. దీంతో చేసిన అప్పులు తీరక స్వదేశానికి వచ్చిన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని మృతదేహాలను స్వదేశాలకు తరలించడానికి నెలల తరబడి ఎదురు చూసే దయనీయ స్థితిని చూశాము. 2013లో వలసదారుల సంక్షేమ, హక్కుల వేదికను ఏర్పాటు చేసి కొన్ని గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ప్రతి నెల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాము. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గల్ఫ్ మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారాన్ని అందజేసేవారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచు తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా ఇప్పటికీ అమలు కాలేదు. అంతే కాదు.. గత ప్రభుత్వాలు ఇచ్చిన తరహాలో లక్ష రూపాయలు కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన 2 జూన్ 2014 నుంచి 2 అక్టోబర్ 2017 నాటికి 431 మంది తెలంగాణ ప్రజలు గల్ఫ్‌లో మృత్యువాత పడ్డట్లు రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ధ్రువీకరించింది. వీరిలో ఒక్క కుటుంబానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయమూ అందజేయలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని మృతదేహాలను వెంటనే స్వగ్రామాలకు చేర్చుతున్నప్పటికీ వారి కుటుంబాలకు భరోసా కల్పించడంలో విఫలమవుతుతోంది.

కేరళ, పంజాబ్ తరహాలో..

గల్ఫ్ దేశాల్లో సంక్షోభం గురించి తెలియక ఉపాధి వేటలో ఏడారి దేశాలకు వెళ్లి కష్టాలపాలవుతున్న రాష్ట్ర నిరుద్యోగులను ఆదుకోవడానికి ఒక ప్రత్యేక విధానమంటూ లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేరళ, పంజాబ్ రాష్ట్రాల తరహాలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, ప్రతి ఏటా వంద కోట్ల రూపాయల నిధిని కేటాయించడం లాంటి చర్యలు తీసుకోవాలి. నకిలీ ఏజంట్లను కఠినంగా శిక్షించడంతో పాటు ప్రత్యేక వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే విదేశాల్లో ఉద్యోగావకాశాలను తెలియపరచాలి. యువతకు అందుకు తగ్గ శిక్షణ ఇచ్చి ఉపాధి కోసం విదేశాలకు పంపే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. గల్ఫ్ దేశాల్లో అనారోగ్యం, ఉద్యోగపరంగా సమస్యలతో నష్టపోయి తిరిగి స్వదేశానికి వచ్చిన వారికి పావలా వడ్డీతో రుణాలు అందజేసి స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించి వారి జీవితాలకు భరోసా కల్పించాలి. గల్ఫ్ దేశాలలో సంపాదించి తెలంగాణ రాష్ట్రానికి మన వాళ్లు ప్రతీ నెల పంపిస్తున్న డబ్బుపై పన్నుల రూపంలో వందల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితుల సంక్షేమం గురించి కూడా ఆలోచించాలి. గల్ఫ్ మృతుల కుటుంబాలకు పింఛన్‌ను అందజేయాలి.

వైద్యం అందని దైన్యం

- దుబాయ్‌లో గాయపడిన సిరిసిల్లవాసి
- అచేతనంగా స్వగ్రామానికి
- ఆదుకునే వారి కోసం ఎదురుచూపు

పాలమాకుల శేఖర్, సిరిసిల్లటౌన్:

నా పేరు చిలుముల చంద్రశేఖర్. మాది సిరిసిల్ల పట్టణం బీవైనగర్. స్వర్ణకారుడిగా పనిచేస్తూ నా భార్య అరుణ, కొడుకులు సాయికుమార్, తేజలను పోషించుకునే వాడిని. పదేళ్ల క్రితం కులవృత్తికి పనులు తక్కువయ్యాయి. పిల్లల భవిష్యత్తు కోసం దుబాయ్ పోయి సంపాదిం చాలనుకున్న. కోనరావుపేట మండలం కనగర్తికి చెందిన ఓ ఏజెంటు రూ.1.30లక్షలను తీసుకుని దుబాయ్‌కి పంపిండు. అక్కడ ఆంధ్రాకు చెందిన అన్‌లైసెన్స్‌డ్ ఏజెంటు నన్ను మూడు నెలలు ఏ పనీ లేకుండా తిప్పిండు. చేతిల డబ్బుల్లేకుండా అక్కడ చాలా రోజులు పస్తులుంటూ.. తెలుగు వారి వద్ద తలదాచు కునేటోన్ని. ఆ తర్వాత ఏమైందో గానీ అతని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఎక్కడికో పారిపోయిండు. అక్కడ మనవాళ్లు నా పరిస్థితి తెలుసుకుని ఎక్కడైనా పని ఉంటే చెప్పేటోళ్లు. లేకుంటే రూములోనే ఉండేటోన్ని. కొద్ది రోజులకు మన తెలుగోళ్ల సాయంతో ఓ కంపెనీలో చేరాను. మూడున్నర సంవత్సరాలు కార్పెంటర్ పనిచేసిన. యజమానులు జీతం సరిగా ఇవ్వక పోయేటోళ్లు. కంపెనీలో చేరేటప్పుడు నెలకు రూ.1200 దర్‌హమ్‌లు ఇస్తానన్నరు. కానీ నాలుగు నెల్లకోసారి కూడా జీతం ఇచ్చేటోళ్లు కాదు. తర్వాత ఖల్లవెళ్లి వీసాతో కార్పెంటర్ పనులే చేసేటోన్ని. నన్ను అక్కడ పనిలో పెట్టిన సబ్‌కాంట్రాక్టర్ నాకు డబ్బులు సరిగా ఇచ్చేటోడు కాదు. కచ్చితంగా జీతం ఇవ్వాలని నిలదీస్తే.. జైలుకు పంపుతానని బెదిరించిండు. ఇట్లా నేను అక్కడ ఏజెంట్ల వద్ద రూ.23వేల దర్‌హమ్స్ మునిగాను. డిసెంబర్ 5న ఓ భవనంలో సీలింగ్ పనులు చేస్తూ నిచ్చెన జారీ కిందపడి పోయాను. సబ్‌కాంట్రాక్టర్ ఆసుపత్రికి తీసుకుపోయిండు. కేవలం మందులు మాత్రమే ఇప్పించిండు. కాలి ఎముక మూడుముక్కలైందని అక్కడి డాక్టర్లు చెప్పగా.. రూ.10 వేల దర్‌హమ్స్ ఖర్చయితాయన్నరు. చేసేది లేక నా పరిస్థితిని ఇంటివాళ్లకు చెప్పుకున్నా. పొత్తూరుకు చెందిన రవీందర్‌రెడ్డికి మావాళ్లు చెబితే.. ఆయన గల్ఫ్ కార్మిక నాయకుడు అడవి పదిరకు చెందిన మహేందర్‌రెడ్డి, షార్జాలో ఉన్న ముస్తాబాద్‌కు చెందిన జనగామ శ్రీనివాస్, ఢిల్లీకి చెందిన గిరీష్‌పంత్‌కు సమాచారం ఇచ్చారు. వారి సాయంతో ఎంబసీకి పోయి నా పరిస్థితిని వివరించగా.. ఎంబసీ వారు మానవతా దృక్పథంతో ఉచిత విమాన ప్రయాణ టికెట్ ఇచ్చి పంపారు. కాలికి ఆపరేషన్ చేయించుకోవాలంటే చేతిలో చిల్లిగవ్వలేదు. మంచం పట్టిన నాకు భార్య, పిల్లలు సేవలు చేస్తున్నారు. ఇప్పుడు నేను ఎట్లా నడిచి వారిని సాదుకోవాలి. కరీంనగర్ ఆసుపత్రికి పోతే ఆరోగ్యశ్రీ ఈ ఆపరేషన్‌కు వర్తించదన్నారు. రూ.80వేలు ఖర్చవుతుందట. ప్రభుత్వం ఆదుకోవాలి.

> **ఉన్న ఊర్లో పనుల్లేక పొట్ట చేతబట్టుకుని పోయిన బడుగు జీవి అక్కడ పనికోసం ఎన్నో అవస్థలు పడ్డాడు. ఏదో ఒక పనిలో కుదిరిన ఆయనను విధి వెంటాడింది. నిచ్చెన జారి కిందపడిపోయాడు. ఆ ప్రమాదంలో కాలు విరిగితే పనిలో పెట్టుకున్న కంపెనీ కనీసం వైద్యం కూడా చేయించలేదు. దూర దేశంలో పడిన కష్టాలు ఆయన మాటల్లోనే..**


దుబాయ్‌లో చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న జనగామ శ్రీనివాస్, గిరీష్‌పంత్

12
మన వర్ధన్నపేట
సాక్షి వరంగల్ రూరల్
శనివారం | జనవరి | 6 | 2018



గ్యాస్ సమాచారం

వర్ధన్నపేట: పట్టణంలోని రోణి భారత్‌గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు శనివారం గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు మేనేజర్ శ్రీధర్ తెలిపారు. గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9440156789 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వివరాలకు 9494806090 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రాయపర్తి: మండలకేంద్రంలోని అమూల్యగ్యాస్ ఏజెన్సీలో హెచ్‌పీ గ్యాస్ కోసం శుక్రవారం బుక్ చేసుకున్నవారికి శనివారం సరఫరా చేస్తామని డీలర్ ఐత సుధాకర్ తెలిపారు. బుక్ చేసుకునేందుకు ఫోన్ 08711231300-9963223519 నంబర్లను సంప్రదించాలని కోరారు. కొత్తగా బుక్ చేసుకునేవారు 9666023456 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

శిథిల భవనాన్ని తొలగించాలి



రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లి తెట్టెకుంట తండాలోని ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో భవనం ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళనలో చదువుకుంటున్నారు. నూతన తరగతి గదుల కోసం నిధులు మంజూరు అయినప్పటికీ అధికారులు పనులు ప్రారంభించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శిథిలమైన భవనాన్ని తొలగించి నూతన తరగతి గదుల నిర్మాణ పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్ రావు



టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే దయాకర్‌రావు



పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

రాయపర్తి: కార్యకర్తలకు అండగా ఉండి వారి కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం మృతుల కుటుంబాలను పరామర్శించారు. మహబూబ్‌నగర్‌లో పెండ్లి కొంరమ్మ, ప్రతాప్, తిరుపతమ్మ, మండల కేంద్రానికి చెందిన ఎండీ ఖలీద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమాల్లో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి, నర్సింహానాయక్, సురేందర్‌రావు, రంగు కుమార్, ఎండీ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సురేందర్ రావు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వట్నాల సత్యనారాయణ, ఆకుల నరేందర్‌రావు, అంజయ్య, తోటకూరి రాజు, తదితరులు పాల్గొన్నారు

గ్రామపంచాయతీని సందర్శించిన డీపీఓ



వివరాలు తెలుసుకుంటున్న డీపీఓ శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి: మండల కేంద్ర గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం డీపీఓ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి పన్నుల వసూలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ పన్నులు చెల్లిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పన్ను, నల్లా పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎండీ ఉస్మాన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం కరపత్రాల పంపిణీ

వర్ధన్నపేట: ఎస్సీ వర్గీకరణకు సహకరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం కరపత్రాలను పంపిణీ చేశారు. మండలంలోని కట్య్రాల గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుబ్బ యాకయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న మందకృష్ణను అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈరెల్లి శ్రీనివాస్, సామెలు, మహేష్, శ్రీధర్, రమేష్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పైకప్పు కూలి ఇద్దరికి గాయాలు

రాయపర్తి: ప్రమాదవశాత్తు అర్ధరాత్రి ఇంటిపైకప్పు, గోడ కూలి ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున మండల కేంద్రంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రాయపర్తి మండల కేంద్రానికి మంచాల వెంకటయ్యతోపాటు కుమారుడు మంచాల బుచ్చయ్య, కూతురి కుమారుడు సందీప్, కుటుంబ సభ్యులు యాకంత, స్వరూప నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో పాత ఇళ్లు కావడంతో ప్రమాదవశాత్తు ఇంటిపైకప్పుతోపాటు గోడ కూలింది. ఈ సంఘటనలో బుచ్చయ్య, అతని మేనల్లుడు సందీప్‌కు గాయాలయ్యాయి.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



యాకయ్య(ఫైల్)

ఐనవోలు(వర్ధన్నపేట): కడుపు నొప్పి భరించలేక ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఐనవోలు మండల కేంద్రంలో చోటు చేసుకుం ది. ఐనవోలు ఎస్సై అశోక్‌కుమార్ కథనం ప్రకారం.. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బోల్లెపెల్లి యాకయ్య(60) గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. దీంతో భరించలేక ఊరి బయట ఉన్న ఓ వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం రైతులు కుటుంబ సభ్యులకు తెలపడంతో సంఘటనా స్థలానికి వెళ్లి బోరున విలపించారు. మృతుడికి భార్య సుభద్ర, కుమారుడు రంజిత్ ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

పగటి పూట విద్యుత్ వెలుగులు

వర్ధన్నపేట: పర్వతగిరి మండల కేంద్రంలోని నెక్కొండ రోడ్డులో వీధి లైట్లు శుక్రవారం మధ్యాహ్న సమయంలో కూడా వెలిగాయి. గ్రామపంచాయతీ సిబ్బంది వీధి లైట్లను బంద్ చేయకపోవడంతో రోజంతా వెలిగాయి. దీంతో విద్యుత్ భారీగా వృథా అయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమంలో ప్రభుత్వాలు విఫలం



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

వర్ధన్నపేట: ప్రజా సంక్షేమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(ఏఐఎఫ్‌డీవై) జిల్లా అధ్యక్షుడు మంద రవి విమర్శించారు. ఏఐఎఫ్‌డీవై ఆధ్వర్యంలో ఈనెల 7న గీసుగొండలో జరగనున్న జిల్లా మహాసభ కరపత్రాన్ని శుక్రవారం చెన్నారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన కొనసాగుతుందని, బీజేపీ పాలనలో మతఘర్షణ, భౌతిక దాడులు పెట్రేగిపోతున్నాయని దుయ్యబట్టారు. బంగారు తెలంగాణ సాధన పేరుతో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెడుతున్నారని విమర్శించారు. దళితులకు మూడెకరాలు భూమి, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, లక్ష ఉద్యోగాల కల్పన తదితర అంశాలపై విస్తృత చర్చ జరిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాన్ని ఎండగట్టడానికి జిల్లా సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజు, కరుణాకర్, రవి, ఖాసీం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపు హామీతో హర్షం



అధికారులతో సిబ్బంది

వర్ధన్నపేట: పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలోని యాకూబ్ బాబా దర్గాలో పనిచేస్తున్న వక్ఫ్ బోర్డు సిబ్బంది వేతనాలు పెంచుతామని అధికారులు హామీ ఇవ్వడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వక్ఫ్‌బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్ నసిరొద్దీన్, ప్రొటెక్షన్ కమిటీ మెంబర్ జమీలుద్దీన్‌లు దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా సిబ్బంది వారిని కలిసి వేతనాలు పెంచాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు ప్రభుత్వానికి నివేదించి త్వరలో వేతనాల పెంపునకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దర్గా సూపరింటెండెంట్ ముంతాజ్, తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: రోడ్డు పనులు..
పేరు: పూజారి శ్రీకాంత్,
ఆర్‌అండ్‌బీ ఏఈ, వర్ధన్నపేట



వర్ధన్నపేట:

ప్రశ్న: ఫిరంగిగడ్డ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారా

జవాబు: వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ నుంచి ఫిరంగిగడ్డ వరకు ఆర్ అండ్‌బీ నిధులతో రోడ్డు విస్తరణ చేస్తున్నాం.

ప్రశ్న: రోడ్డు విస్తరణకు ఎన్ని నిధులు మంజూరయ్యాయి

జవాబు: అభివృద్ధి పనులకు రూ. 4.10 కోట్లు ఎస్టీమేట్ చేయగా, రూ.3.10 కోట్లకు టెండర్ ఖరారు చేశారు.

ప్రశ్న: ప్రస్తుతం ఏ పనులు చేస్తున్నారు?

జవాబు: రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రెయినేజీ కాల్వలను నిర్మిస్తున్నాం. ఈ పనులు పూర్తి చేసిన వెంటనే రోడ్డు పనులు చేస్తాం.

ప్రశ్న: ఎంత వెడల్పులో రోడ్డు విస్తరణ చేస్తున్నారు

జవాబు: రోడ్డు మొత్తం వెడల్పు 15.7 మీటర్లు ఉంటుంది. ఇందులో 11 మీటర్లు బీటీ, 1మీటర్ సెంట్రల్ లైటింగ్, 2.2 మీటర్ల సైడ్ డ్రెయినేజీలు, 1.5 మీటర్లు వెడల్పులో ఇరువైపుల పైపులైను నిర్మాణానికి స్థలం కేటాయిస్తాం.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం



బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

పరిచయం: రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.


4 మార్కుల ప్రశ్న

1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?

(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం)

జ: పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోఅయినా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి. వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.
- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.



2 మార్కుల ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.

(సమాచార సేకరణ నైపుణ్యం)

జ: భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి. *(విషయావగాహన)*

జ: అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..

భారత సమాఖ్య వ్యవస్థ: 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.

అమెరికా సమాఖ్య వ్యవస్థ:
1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?

జ: అధ్యక్ష తరహా వ్యవస్థ: దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా

పార్లమెంటరీ తరహా వ్యవస్థ: పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
ఉదా: బ్రిటన్, ఇండియా

1 మార్కు ప్రశ్నలు

1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?

జ: రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్.

2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?

జ: రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?

జ: ఏకీకృత విధానం: దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.
సమాఖ్య విధానం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
ఉదా: అమెరికా, ఇండియా మొదలైనవి.

4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.

జ: ఉమ్మడి జాబితా: కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

జ: రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.



‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నల్లగొండ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
   1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
   2) ఇటలీ, జర్మనీ, జపాన్
   3) అమెరికా, చైనా, స్పెయిన్
   4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్
2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
   1) బీజింగ్ 2) నాన్‌కింగ్
   3) షాంఘై 4) పెకింగ్
3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారిబాల్డీ ఎక్కడ జన్మించాడు?
   1) నైస్ 2) టస్కనీ
   3) సార్డీనియా 4) వెనిస్
4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
   1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
   3) రక్షకుడు 4) విమోచకుడు
5. కింది వాటిలో సరైన జత ఏది?
   1) హిట్లర్ ఆత్మహత్య -1945
   2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
   3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
   4) పైవన్నీ సరైనవే
6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
   1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
   3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే
7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
   1) చైనా – బ్రిటన్
   2) జర్మనీ – ఆస్ట్రియా
   3) జపాన్ – అమెరికా
   4) ఫ్రాన్స్ – ఇటలీ
8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
   1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
   3) చూటే 4) మావో సే టుంగ్
9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
   1) సార్డీనియా 2) ఫ్లోరెన్స్
   3) వెనిస్ 4) సెవాయ్
10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
    1) బోస్నియా 2) సెర్బియా
    3) ఆస్ట్రియా 4) మొరాకో
11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) పీపుల్స్ అబ్జర్వర్
    2) ఇల్ రిసార్జిమెంటో
    3) ఇస్క్రా 4) అవంతి
12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
    1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
    3) మొదటి విలియం
    4) నెపోలియన్ బోనాపార్టే
13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
    1) సరాజెవో 2) వార్సా
    3) బెర్న్ 4) జెనీవా
14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
    1) పోప్ 10వ లియో
    2) పోప్ 6వ అలెగ్జాండర్
    3) పోప్ 7వ ఫయిస్
    4) పోప్ 5వ ఫయిస్
15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
    1) ఆర్లాండో 2) జార్జ్ క్లైమెన్సో
    3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్
16. ‘యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
    1) డాంటన్ 2) మిరాబూ
    3) రాబిస్పియర్ 4) లఫాయితే
17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
    1) ఎర్ర చొక్కాల దళం
    2) నల్ల చొక్కాల దళం
    3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
    4) యంగ్ ఇటలీ సంస్థ
18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
    1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
    3) దేవతల మార్గం
    4) దైవ శాపగ్రస్థ దేశం
19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
    1) 1769 ఆగస్టు 15
    2) 1779 జనవరి 26
    3) 1789 మార్చి 19
    4) 1766 అక్టోబర్ 14
20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
    1) జపాన్ 2) చైనా
    3) భారత్ 4) శ్రీలంక
21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
    1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
    2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
    3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
    4) పైవన్నీ సరైనవే
22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
    1) బ్రిటీషర్లు 2) ఫ్రెంచ్‌వారు
    3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు
23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
    1) ప్రష్యా 2) ఇంగ్లండ్
    3) రష్యా 3) ఆస్ట్రియా
24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
    1) ఇంగ్లండ్ 2) రష్యా
    3) ఫ్రాన్స్ 4) చైనా
25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
    1) 1932 2) 1934
    3) 1936 4) 1938
26. ‘బ్లడ్ అండ్ ఐరన్ పాలసీ సృష్టికర్త ఎవరు?
    1) జోసెఫ్ మాజినీ
    2) డాక్టర్ సన్‌యెట్‌సేన్
    3) ఆటోవాన్ బిస్మార్క్
    4) మూడో నెపోలియన్
27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
    1) లెనిన్ 2) స్టాలిన్
    3) అడాల్ఫ్ హిట్లర్
    4) బెనిటో ముస్సోలినీ
28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూయార్క్
    3) బెర్లిన్ 4) మాస్కో






29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
    1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
    3) గెస్టాపో 4) ఆగ్‌ఫ్రూ
30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
    1) 1918 2) 1920
    3) 1922 4) 1924
31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
    1) శ్రీలంక 2) జపాన్
    3) చైనా 4) బర్మా
32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
    1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
    3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
    4) దాస్ కాపిటల్
33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
    1) వెనిస్ 2) మిలాన్
    3) ఫ్లారెన్స్ 4) రోమ్
34. ‘కార్బోనరీ’ అంటే?
    1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
    3) బొగ్గును కాల్చేవారు
    4) యుద్ధ ఖైదీలు
35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
    1) ఇస్మత్ ఇనోను
    2) ముస్తాఫ కెమాల్ పాషా
    3) అలీ ఫతేహ్ ఒక్యార్
    4) జెనిటో జౌరజ్
36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
    1) 1815 2) 1817
    3) 1819 4) 1821
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
    2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
    3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
    4) పైవన్నీ సరైనవే
38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
    1) 1941 డిసెంబర్ 7
    2) 1942 డిసెంబర్ 17
    3) 1943 ఆగస్టు 16
    4) 1944 మార్చి 19
39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
    1) సూర్యుడు, నాగలి
    2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
    4) పుల్లల మోపు, గొడ్డలి
40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) మాజినీ 2) గారిబాల్డీ
    3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ
41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
    1) 1900 2) 1902
    3) 1904 4) 1906
42. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
    2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
    3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
    4) పైవన్నీ సరైనవే
43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
    1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
    3) షాట్ 4) వాన్‌రూన్
44. ‘మెయిజీ’ అంటే?
    1) విజ్ఞతతో వ్యవహరించడం
    2) నియంతృత్వ పాలన
    3) పెద్ద భూస్వామ్య వర్గం
    4) దైవలోక చక్రవర్తి
45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
    1) జపాన్ 2) చైనా
    3) ఆస్ట్రియా 4) ప్రష్యా
46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
    1) 1862 2) 1864
    3) 1866 4) 1868
47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
    1) మొదటి విలియం
    2) 16వ లూయి 3) ముత్సుహిటో
    4) నెపోలియన్ బోనాపార్టే
48. ప్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
    1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
    3) డెన్మార్క్, ఆస్ట్రియా
    4) ఫ్రాన్స్, ఆస్ట్రియా
49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
    1) జర్మనీ 2) టర్కీ
    3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్
50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
    1) పోలాండ్ 2) డెన్మార్క్
    3) రష్యా 4) ఆస్ట్రియా
51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
    1) 1914-1918 2) 1915-1918
    3) 1914-1917 4) 1914-1924
52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
    1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
    3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం
53. ‘పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
    1) జర్మనీ 2) ఇటలీ
    3) ఆస్ట్రియా 4) రష్యా
54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
    1) కైరో 2) అంకారా
    3) గాల్లిపోలి 4) టోక్యో
55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
    1) జెరోమ్ 2) టాలీరాండ్
    3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్
56. రష్యాలో ట్రాట్స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
    1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
    3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం
57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
    1) శాసనోల్లంఘనోద్యమం
    2) సహాయ నిరాకరణోద్యమం
    3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
    4) క్విట్ ఇండియా ఉద్యమం
58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
    1) పూయీ 2) షియోవాంగ్టీ
    3) యువాన్ 4) ముత్సుహిటో
59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
    1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
    3) జనరల్ మెకార్థర్
    4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find General Essays,
General Knowledge and Jobs
సాక్షి SAKSHI EDUCATION
Get it on GOOGLE PLAY
Available for Windows Phone

www.sakshieducation.com

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.


గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్స్ డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురువైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy		b	o	a	t	p	p
boat		x	y	b	c	e	o
star		f	s	e	m	a	t
potty		s	t	a	o	c	t
peach		y	a	c	s	h	y
beach		p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



రైతుల కష్టాలు తీర్చేందుకే

నిరంతర విద్యుత్



ఇటుకాలపల్లిలో 'పల్లె ప్రగతి' కార్యక్రమానికి ర్యాలీగా వస్తున్న ముఖ్యఅతిథులు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, తదితరులు

- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు
- బంగారు తెలంగాణ సాధన దిశగా అడుగులు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

నర్సంపేటరూరల్: రైతుల కష్టాల తీర్చేందుకే వ్యవసాయానికి సీఎం కేసీఆర్ ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాడని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ఇటుకాలపల్లిలో శుక్రవారం నిర్వహించిన 'పల్లె ప్రగతి' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ సీఎం కేసీఆర్ ముందుకు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కోసం మిషన్ కాకతీయ, మిషన్‌భగీరథ కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలు స్థానిక సమస్యలు వివరించగా ఫ్లోరైడ్ సమస్య తీర్చడానికి ఎమ్మెల్సీ నిధుల నుంచి తక్షణమే మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మహిళా బిల్డింగ్ కోసం రూ.20లక్షలు ఎస్‌బీఎఫ్ నుంచి నిధులు మంజూరు చేస్తానన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో గదుల నిర్మాణం, ప్రమరీ నిర్మాణాలకు త్వరలో నిధులు మంజూరు చేస్తానని కడియం హామీ ఇచ్చారు. అనంతరం దోమతెరలు, ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ గద్ద పద్మ, కూడా చైర్మన్ మర్రియాదవరెడ్డి, టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్ రావు, నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, మధన్‌కుమార్, మునిగాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు మచ్చిక నర్సయ్య, గూళ్ల అశోక్, సర్పంచ్ సున్నంకొమ్మాలు, ఎంపీటీసీలు కట్ల సుధాకర్‌గౌడ్, కట్ల సుదర్శన్‌రెడ్డి, తాళ్లపల్లి లావణ్య, గుంటికిషన్, దార్ల రమాదేవి, జయపాల్‌రెడ్డి, చంద్రమౌళి, సంపత్, ఆర్డీఓ రవి, ఏసీపీ సునీతామోహన్, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ నిధులతో ఇటీవల నిర్మించి నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

పంటల బీమా వివరాలు వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలి

వరంగల్ రూరల్: జిల్లాలో 2017–18 సంవత్సరానికి పంటల బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకున్న రైతుల వివరాలను వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆమ్రపాలి బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బ్యాంకర్లు, బీమా సంస్థల అధికారులతో పంటల బీమా పథకంపై సమీక్షించారు. సాధ్యమైనంత తొందరగా బీమా సంస్థలకు రైతుల వివరాలను అందించాలని బ్యాంకర్లను కోరారు. ఈ మేరకు వెబ్ పోర్టల్‌లో వివరాల నమోదుపై ఈనెల 11న అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరి చేయాలని, జాబితా ఇప్పటికే బ్యాంకర్లుకు పంపామన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సంతోష్ నాయక్, వ్యవసాయ అధికారి ఉషాదయాళ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మూడు జిల్లాలకు పశుసంవర్థక శాఖ అధికారులు

ఆత్మకూరు(పరకాల): వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో పశుసంవర్థక శాఖలోని పలువురు ఏడీ(అసిస్టెంట్ డైరెక్టర్)లకు డీడీ(డిప్యూటీ డైరెక్టర్)లుగా పదోన్నతులు పొందారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి తాజాగా ఉత్వర్వులు వెలువడ్డా యి. పశుసంవర్థక శాఖ వరంగల్ అర్బన్ జిల్లా అధికారిగా డాక్టర్ పరంజ్యోతిబాబు, మహబూబాబాద్ జిల్లాకు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, భూపాల్‌పల్లి జయశంకర్ జిల్లాకు డాక్టర్ బాలకృష్ణను నియమించారు. హసన్‌పర్తి వెటర్నరీ డాక్టర్ యాకూబ్ రెడ్డి వర్ధన్నపేట ఏడీగా, దమ్మన్నపేట డాక్టర్ సారంగ పాణి అమ్మంపేట ఏడీగా, ధర్మసాగర్ డాక్టర్ బీఎస్.రెడ్డి నల్గొండ షీప్ ఏడీగా, పెద్దపెండ్యాల డాక్టర్ బాలకిషన్ గూడూరు ఏడీగా, రాయపర్తి డాక్టర్ పి.ఐలయ్య భువనగిరి యాదాద్రి ఏడీగా, జఫర్‌గఢ్ డాక్టర్ జి.కె.మూర్తి బద్రాద్రి కొత్తగూడెం ఏడీగా పదోన్నతులు పొందారు.

సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా

కాళోజీసెంటర్: జిల్లా పీఆర్‌టీయూ సంఘం భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తాని ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. శుక్రవారం హన్మకొండలోని తన నివాసంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, వడ్డేపల్లి పూర్ణచందర్ కలసి 2018 సంఘం డైరీ అందజేశారు.



కొండా మురళీధర్‌రావుకు డైరీ అందజేస్తున్న పీఆర్‌టీయూ నేతలు

టీజీఓ క్యాలెండర్ ఆవిష్కరణ..

వరంగల్ రూరల్: జిల్లా టీజీఓ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కలెక్టర్ ఆమ్రపాలి శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి పణికుమార్, ఉపాధ్యక్షులు ఎం.కిరణ్మయి, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల చిట్టా సమర్పించాలి

- దాడుల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు
- ఎక్కువ ఘటనలు జరిగే ప్రాంత్రాలకు జియో ట్యాగింగ్ : సీపీ సుధీర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్ క్రైం: నేరాల నియంత్రణ కోసం వరంగల్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు తెలిపారు. డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి సూచనల మేరకు శుక్రవారం కమిషనరేట్‌లో పోలీసు అధికారులతో సీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం కొత్త తరహాలో నేరస్తుల సమగ్ర సర్వేకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి ఆస్తి నేరాలు, హత్యలు, కిడ్నాప్‌లు, నకిలీ నోట్ల చెలమణి, ఆయుధాలు, పేలుడు పదార్థాల అక్రమ రవాణా, ప్రశ్నపత్రాల లికేజీ, మానవ అవయవల అక్రమ రవాణా తదితర చట్ట వ్యతిరేక అంశాల్లో పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల సమారాన్ని ఈనెల 12 లోపు కమిషనరేట్ కార్యాలయంలో సమార్పించాలని సిబ్బందిని అదేశించారు. ఎక్కువ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి జియో ట్యాగింగ్ చేస్తామని సీపీ తెలిపారు. ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌కు ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు, సర్కిల్, డివిజన్ స్థాయి పోలీసు కార్యాలయాల నిర్వహణకు అవసరమైన వివరాలను తెలియజేయాలన్నారు. నేరాల నియంత్రణకు నగరంతో పాటు గ్రామీణ పాంత్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది, అధికారుల రివార్డులకు సంబంధించి ప్రతిపాదనలను పంపించాలన్నారు.






(Dwaraka) https://t.me/telugudailynews



హలో సాక్షి..
నర్సంపేట : 9703393744,
ఖానాపురం : 9951657313
దుగ్గొండి : 9705346446,
నల్లబెల్లి : 9010317278
నెక్కొండ : 9666194454,
చెన్నారావుపేట : 9490003439
నర్సంపేట రూరల్ 9030965866

లీకేజీల పరంపర



నర్సంపేట రూరల్: నర్సంపేట పట్టణంలోని సర్వాపురం బైపాస్ రోడ్డు వద్ద నెల క్రితం పైప్‌లైన్లు లీకేజీ అయి తాగు నీరు వృథాగా పోతుంది. తక్షణమే అధికారులు స్పందించి పైప్‌లైన్లు మరమ్మతులు చేపట్టి లీకేజీ నీటిని అరికట్టాలని పలువురు కోరారు.

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9030965866

పైసల పాట్లు..!

- రెండు గ్రామాలు, పదుల సంఖ్యల తండాలకు ఒకే పోస్టాఫీస్ దిక్కు
- ఇబ్బందులు పడుతున్న ఆసరా పింఛన్ లబ్ధిదారులు, ఉపాధి కూలీలు



పింఛన్ డబ్బుల కోసం ఎండలో నిలబడిన వృద్ధులు, దివ్యాంగులు

నర్సంపేట రూరల్: ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ డబ్బులు తీసుకోవాలంటే పక్క గ్రామానికి కాలినడకన వెళ్లాల్సిందే. పోస్టాఫీసు వద్ద ఒకే సారి ఎగబడడంతో ప్రతి నెల తొక్కిసలాటలు తప్పడంలేదు. దీనికి తోడుగా వేలిముద్రలు పడకపోయినా, మిషన్ పనిచేయకపోయినా ఒకటికి నాలుగు సార్లు తిరగాల్సిన పరిస్థితి నెలకొంటుంది. పోస్టాఫీస్ వద్ద కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో ఎర్రటి ఎండలో నిలబడి డబ్బులు తీసుకునే దుస్థితి నెలకొంటుంది. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట, రాజుపేట గ్రామాలతోపాటు శివారు పల్లెలు, తండాలకు చెందిన ఆసరా పింఛన్ లబ్ధిదారులు, ఉపాధి కూలీలకు డబ్బులను ముత్తోజిపేట పోస్టాఫీస్ ద్వారానే అందిస్తున్నారు. రాజుపేట పరిధిలోని రాజుపేట, గార్లగడ్డతండా, ముత్యాలమ్మ తండా, మంజ్యానాయక్‌తండా, అడ్డబాట తండా, జంగాలపల్లి తండా, చింతగడ్డ తండా, ముత్తోజిపేట గ్రామంలో ముత్తోజిపేట, కమలాపురం, హనుమాన్ తండా, ఏనుగులతండా, ఇప్పల్‌తండా, కొండసముద్రంతండాలు ఉన్నాయి. ఈతండాలు, శివారు పల్లెల నుంచి ముత్తోజిపేట గ్రామానికి రావాలంటే సుమారు మూడు కిలోమీటర్ల నుంచి ఏడు కిలోమీటర్ల వరకు ఉంటుంది. ముఖ్యంగా చింతగడ్డతండా ప్రజలైతే ఏకంగా నర్సంపేటకు వచ్చి, అక్కడి నుంచి ముత్తోజిపేటకు రావాల్సిన దుస్థితి నెలకొంది. ఎంతో కష్టపడి ముత్తోజిపేట గ్రామానికి చేరుకుంటే తీరా వేలిముద్రలు పడకపోయినా, సిగ్నల్ లేకపోయినా మళ్లీ తిరగాల్సిందే. వృద్ధులు, దివ్యాంగుల పరిస్థితి మరి దయనీయంగా మారింది. ఉదయం వచ్చి సాయంత్రం వరకు అక్కడే ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంటుంది. పోస్టాఫీస్ ఎదుట నిల్వ నీడ కూడా లేదు. దీంతో ఎర్రటి ఎండలోనే నిల్చొని డబ్బులు తీసుకునే స్థితి ఏర్పడుతోంది. అధికారులు స్పందించి పింఛన్ డబ్బులు, ఉపాధి కూలీల డబ్బులను ఆయా గ్రామపంచాయతీ ఆవరణలోనే పంపిణీ చేయాల పలువురు పింఛన్‌దారులు కోరుతున్నారు.

న్యూస్‌బాక్స్

'రైతులను పట్టించుకోని ప్రభుత్వం'

నర్సంపేట: రైతాంగం మార్కెట్‌లో దగా అవుతున్నా తెలంగాణ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లావుడ్య రాజు అన్నారు. పట్టణంలోని మార్కెట్ కార్యాలయం ఎదుట శుక్రవారం న్యూడెమోక్రసీ నాయకులు గేట్ ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుంచి అడ్తివ్యాపారులు దోపిడీ, జీరో దందా తదితర మార్కెట్ సమస్యలపై ఆందోళనలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, నర్సింహస్వామి, అద్దూరి రాజు, వీరన్న, పాణి, రాజు, సారంగం, లింగన్న, ప్రదీప్, సురేష్, మంగన్న, వీరారెడ్డి, సీత్య పాల్గొన్నారు.

బీజేపీ హామీని నిలబెట్టుకోవాలి



ర్యాలీ తీస్తున్న దృశ్యం

నర్సంపేట: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రణయ్‌దీప్ డిమాండ్ చేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. విజయ్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, సతీష్, బాబు, రమేష్, చందు ఉన్నారు.

పనులను వేగవంతం చేయాలి



ర్యాలీలో పాల్గొన్న డీఆర్‌డీఏ శేఖర్‌రెడ్డి

చెన్నారావుపేట: మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. శుక్రవారం గ్రామంలో ప్రారంభం కాని పనులకు ముగ్గులు పోయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో 356 మరుగుదొడ్లు మంజూరు కాగా 156 పూర్తి అయ్యాయని, 128 మరుగుదొడ్లు వివిధ దశల్లో ఉన్నాయని, 66 మంది పనులను ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులను ప్రారంభించి ఓడీఎఫ్ గ్రామంగా ఎంపిక చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మనపల్లి గణేష్, ఎంపీపీ జక్క అశోక్, జెడ్పీటీసీ సభ్యుడు జున్నూతుల రాంరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న, ఏపీఓ జాకబ్ తదితరులు ఉన్నారు.

డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిసాగు లాభదాయకం



డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి నాటు వేస్తున్న దృశ్యం

దుగ్గొండి: డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిసాగు లాభాదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి చిలువేరు దయాకర్ అన్నారు. మండలంలోని పోలారం రెవెన్యూ గ్రామం పరిధిలోని పూరెల్ల మల్లయ్య పొలంలో శుక్రవారం డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి మొలకలు నాటారు. ఈ సందర్భంగా డ్రమ్ సీడర్ పద్ధతిని వ్యవసాయ అధికారి దయాకర్ వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు కిషోర్, ఊర్మిళ, విశ్వశాంతి, రైతులు మల్లయ్య, పద్మ , రాజు, రవి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్డు నిర్మించాలి



నెక్కొండ: మండలంలోని పనికర గ్రామంలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఇళ్లలో ఉపయోగించిన నీటిని గుంతలమయంగా ఉన్న రోడ్లపైకి వదులుతున్నారు. దీంతో అపరిశుభ్రత ఏర్పడి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి.

–కొత్త ప్రశాంత్‌రెడ్డి, పనికర

నల్లాల మోటార్లను తొలగించాలి



నెక్కొండ: మండల కేంద్రంలోని 8వ వార్డులో ఉదయాన్నే మంచినీటి నల్లాలకు అదనపు మోటార్లను పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇదే విషయాన్ని గతంలో పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి నల్లాలకు ఉండే మోటార్లను తొలగించాలి.

–రేగుల అశోక్, నెక్కొండ

కార్యకర్తలను కాపాడుకుంటాం

నర్సంపేటరూరల్: నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట గ్రామ శివారు కమలాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 150మంది రాజీనామా చేసి పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బాబు, దండిగ రమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి: మండలంలోని మామిండ్లవీరయ్యపల్లి వార్డు సభ్యుడు ముస్కు రమ యుగేందర్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో ఇంతల అనంతరెడ్డి, గోవర్ధన్, బాబు, రవి, ఉపేందర్, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పెద్ది

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
ఎం. వేణు
9010299969

(Dwaraka) https://t.me/telugudailynews

మన నర్సంపేట
సాక్షి వరంగల్ రూరల్
శనివారం | జనవరి | 6 | 2018

(Dwaraka) https://t.me/telugudailynews

చైల్డ్‌లైన్-1098పై అవగాహన పెంచుకోవాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట: చైల్డ్ లైన్–1098పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్‌లైన్ డివిజన్ వలంటీరు బెజ్జంకి ప్రభాకర్, వాకర్స్ అసోసియేషన్ బాధ్యుడు ఎర్రబోయిన కిషన్ అన్నారు. పట్టణంలోని వల్లబ్‌నగర్‌లో గల మినీస్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు చైల్డ్‌లైన్–1098పై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమాజంలోని అనాథలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో చుక్క అనిల్, రాపోలు నాగేందర్, తోట ప్రసాద్, సాయివర్ధన్, అంబటి వంశీ, ఎర్రబోయిన ప్రవీణ్, బానోతు దస్రు, మంద ప్రసాద్, కోల చరణ్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

ఖానాపురం: శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని ఎస్సై అభినవ్ అన్నారు. మండల పరిధిలో హద్దుల సూచిక బోర్డులను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కలసిమెలసి ఉండాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ సాంబయ్య, సిబ్బంది ప్రదీప్, ఎర్రయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

వినియోగదారుల ఫోరం అధ్యక్షుడిగా రాజు



నర్సంపేట:వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కామిశెట్టి రాజును ఎంపిక చేసినట్లు రూరల్ జిల్లా అధ్యక్షుడు గోకా రామస్వామి తెలిపారు. శుక్రవారం నియామకపత్రాన్ని రాజుకు అందజేశారు.

పెట్రోల్ పంపును తనిఖీ చేసిన అధికారులు

నెక్కొండ: మండల కేంద్రంలోని దుర్గా ఫిల్లింగ్ స్టేషన్(పెట్రోల్ పంపు)ను లీగల్ మెట్రాలజీ శాఖ స్టేట్ కంట్రోలర్ సి.వి ఆనంద్ ఆదేశాల మేరకు డిప్యూటీ కంట్రోలర్ బలరాం నేతృత్వంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ పంపులోని ఫిల్లింగ్ మిషన్ రీడింగ్, స్టాక్ రికార్డులను పరిశీలించారు. జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రాజేశ్వర్, ఎస్సై నవీన్ కుమార్, దుర్గా ఫిల్లింగ్ స్టేషన్ మేనేజర్ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: పహాణీ పరిశీలన

పూల్‌సింగ్ చౌహాన్, తహసీల్దార్, నర్సంపేట



నర్సంపేట రూరల్:

ప్రశ్న: నర్సంపేట మండల పరిధిలో మొత్తం ఎన్ని రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి?

జవాబు: మండల పరిధిలో 15 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి

ప్రశ్న:ఎంత శాతం పహాణీ రికార్డుల పరిశీలన పూర్తయింది?

జవాబు: 15గ్రామాల్లో వందశాతం సర్వే, ఆన్‌లైన్ సైతం పూర్తయింది.

ప్రశ్న: మొత్తం పట్టా భూమి ఎంత? ప్రభుత్వ భూమి ఎంత ?

జవాబు:నర్సంపే టమండలంలోని మొత్తం భూమి 31,877 ఎకరాలుగా గుర్తించాం. అందులో ప్రభుత్వ భూమి 11,125 ఎకరాలు ఉందని, మిగతా భూమి అంతా పట్టా భూమి అన్నారు.

ప్రశ్న: ప్రభుత్వ భూమిలో అసైన్డ్ ల్యాండ్, పీఓటీ భూమి ఎంత?

జవాబు: మొత్తం అసైన్డ్ భూమి 11,125 ఎకరాలు కాగా, అందులో అసైన్డ్ ల్యాండ్స్ 7,756 ఎకరాలుగా గుర్తించాం. మిగతా 2,874 ఎకరాలు పీఓటీగా గుర్తించాం.

ప్రశ్న:పీఓటీ భూమికి పట్టాలు ఇస్తారా ?

జవాబు: పీఓటీ భూములపై మళ్లీ సర్వే నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులందరికీ పట్టాలు అందిస్తాం.

పనిచేయని చేతిపంపు..



దుగ్గొండి: మండలంలోని మందపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంచినీటి అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేసిన చేతిపంపు మరమ్మతులకు నోచుకోక వృథాగా పడి ఉంది. చేతి పంపు చుట్టూ ముళ్ల చెట్లు పెరిగిపోయాయి. దీంతో నీటి కోసం కాలనీవాసులు బిందెలు పట్టుకుని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. చేతిపంపునకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి


బుట్టలను పంపిణీ చేస్తున్న చైర్మన్ వెంకటనారాయణ

నర్సంపేట: పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ అన్నారు. 19 వార్డులో మహిళలకు శుక్రవారం తడి, పొడి చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు ఇంట్లోని చెత్తను రోడ్లపై వేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తడి,పొడి చెత్త సేకరణ కోసం బుట్టలను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జునస్వామి, కౌన్సిలర్లు మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను విడుదల చేయాలి


రాస్తారోకో చేస్తున్న నాయకులు

నెక్కొండ: మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం రాస్తారోకో చేశారు. సంఘం జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతియుతంగా ఆఫీసులో నిరాహారదీక్ష చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేసి దళితుల మీద కక్ష తీర్చుకుంటున్నాడని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాదిగ మహిళా అధ్యక్షురాలు ఈదునూరి కవిత, నాయకులు వెంకటేష్, రమేష్, యాకయ్య, రవి, శ్రీనివాస్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి: తెలంగాణ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిరుపేద రెడ్డి కులస్తులకు సంక్షేమ పథకాలు అందించాలని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బంగారు తెలంగాణలో రెడ్డి కులస్తులను భాగస్వాములను చేయాలని కోరారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా మల్లాడి జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చార్ల శివారెడ్డి, మొర్ల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇట్టే కృష్ణారెడ్డి, కోశాధికారి పరుపాటి రవీందర్‌రెడ్డి ఎన్నికైనట్లు పేర్కొన్నారు. విజేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జైపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

ఖానాపురం: మండల కేంద్రంలో ఓ ద్విచక్రవాహనదారుడు స్కూల్ బస్సును ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని మండలంలోని రంగాపురం, కొత్తూరు గ్రామాల్లో దింపడానికి ఖానాపురం మీదుగా వళ్తుంది. రెండో బస్టాండ్ నుంచి కొత్తూరు వైపు తిరుగుతుండగా నర్సంపేటకు చెందిన సురేష్ అనే ఓ వాహనదారుడు మద్యం తాగి అతివేగంతో వచ్చి స్కూల్ బస్సును ఢీకొట్టి కిందపడటంతో స్వల్ప గాయాలయ్యాయి.

రెగ్యులర్ వార్డెన్‌లను నియమించాలి

నర్సంపేట: రూరల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్‌లను నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి పార్థసారధి కోరారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారులకు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు హాస్టళ్లకు ఇన్‌చార్జి వార్డెన్‌లను నియమించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రీకాంత్, సాగర్, దినేష్, గణేష్, అనిల్, నవీన్, రమేష్, రవి పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టడం తగదు

నర్సంపేట:నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకులు పల్లెప్రగతి పేరుతో గ్రామాల్లో ప్రజలను మభ్యపెడుతూ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ సభ్యుడు అజ్మీరా శంకర్ నాయక్ అన్నారు. పట్టణంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో రవి, మైపాల్‌రెడ్డి, వినయ్‌గౌడ్, పుల్లూరి స్వామి, నర్సింహరాములు, శ్రీను, సారంగం, వెంకన్న పాల్గొన్నారు.

'ప్రభుత్వాలపై పోరాడాలి'

నర్సంపేట:నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎంసీపీఐయూ మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 7న గీసుగొండలో జరిగే ఏఐఎఫ్‌డీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు.

న్యూస్ బాక్స్

విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలి

నర్సంపేట:విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ పూర్ణచందర్‌రావు అన్నారు. పట్టణంలో శుక్రవారం టీయూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంపీడీఓ రమాదేవితో కలసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, నర్సంపేట అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, కల్యాణ్‌కుమార్, రాజు, కృష్ణారావు, అజీజ్‌పాషా, శౌరీఅసెంథీన, హీరాలా, యాకూబ్‌పాషా, రమాదేవి, సుకన్య, రమేష్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొనాలి

నర్సంపేట: ముగ్గులు తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాతి అని, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం పోటీల్లో పాల్గొనాలని నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జున స్వామి అన్నారు. పట్టణంలో నిర్వహించే ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ముగ్గుల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈనెల 12న పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కోదాటి అనిత, కూచన సరస్వతి, కౌన్సిలర్ మేరుగు వరలక్ష్మి, రుద్ర ఓంప్రకాశ్, శ్రీనివాసరావు ఉన్నారు.

'కాలయాపన చేస్తున్న ప్రభుత్వాలు'

నెక్కొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటలతో కాలయాపన చేస్తున్నాయని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో శుక్రవారం సొల్లేటి సీతారాములు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నరేంద్ర మోదీ మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయని ఎద్దేవా చేశారు. అ సమావేశంలో ఎంసీపీఐ(యూ) నాయకులు కాయితోజు రాంబ్రహ్మం, జల్లి బుచ్చన్న, మంకు మధు, మనుబోతుల ఉప్పలయ్య, కారు వెంకన్న, సగురపు కొమ్మాలు, గడ్డం సాంబయ్య, మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

చెన్నారావుపేట: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఎఫ్ఓ రామిరెడ్డి అన్నారు. మండలంలోని మగ్దుంపురం గ్రామంలో సిద్ధార్థ డిగ్రీ,పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థ శీతాకాల క్యాంపు శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. అగ్నిమాపన సిబ్బంది అగ్రి ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహ కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్ని జరిగినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ అశోక్, అధ్యపకుడు రవికుమార్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఏది చెత్తశుద్ధి ...?



సంగెం: స్వచ్ఛ భారత్, స్వచ్ఛ గ్రామం అనేది మాటలకే పరిమితమవుతోంది. గ్రామాల్లో చెత్త వేయడానికి స్థలం లేకపోవడంతో రోడ్ల పక్కనే వేస్తున్నారు. దీంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346435

నరక ప్రయాణం..

- అధ్వానంగా గ్రామీణ ప్రాంతాల రోడ్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

శాయంపేట: గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణం నరకంగా మారుతోంది. చాలా కాలం క్రితం వేసిన ఇక్కడి రో డ్లపై ఎక్కడ చూసిన భారీ గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్రవాహనాలు సైతం వెళ్ల లేని విధంగా ఉన్నాయి. దీం తో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. దీనికి తోడు చాలా గ్రామాల్లో ప్రమాదకర మలుపులు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వా హనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మం డలంలోని ప్రగతిసింగారం, కాట్రపల్లి శివారుల్లో ఉన్న క్రషర్ల నుంచి వసంతాపూర్ టన్నెల్ నుంచి తీసిన కంకరతో భారీ వాహనాలు అధిక బరువుతో వెళ్తుండటంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. దీంతో ద్విచక్రవాహనదారు, ఆటోలు అదుపు తప్పి పక్కనున్న పొలా ల్లోకి దూసుకెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. వ'సంతాపూర్ నుంచి కొప్పుల వెళ్లే రోడ్డు, ప్రగతిసిం గారం నుంచి కాట్రపల్లి వెళ్లే రోడ్డు, ప్రగతిసింగారం నుంచి వసంతాపూర్ వెళ్లే రోడ్లు పూర్తిగా ఛిద్రం కావడంతో జబ్బు పడిన వారు, ప్రసవాల కోసం ఆస్పత్రులకు వెళ్లేవారు నరకం చూస్తున్నారు. ఇప్పటికైనా ప్ర జాప్రతినిధులు, అధికారులు స్పందించి పాడైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న కొప్పుల-వసంతాపూర్ రోడ్డు

రోడ్లు బాగు చేయాలి..



పాడైన రోడ్లకు అధికారులు మరమ్మతులు చేపట్టాలి. ఏళ్లు గడుస్తున్న రోడ్లను పట్టించుకోకపోవడంతో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలి.
–వంగాల భాస్కర్‌రెడ్డి, కొప్పుల

పట్టించుకోని ప్రజాప్రతినిధులు



గ్రామాల్లో ఎక్కడ చూసిన రోడ్లు పాడై కనిపిస్తున్నాయి. వీటికి మరమ్మతులు చేయించడంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి.
–వైనాల వీరస్వామి, వసంతాపూర్

నేడు స్పీకర్ మధుసూదనాచారి పర్యటన

శాయంపేట: మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి శనివారం స్పీకర్ మధుసూదనాచారి రానున్నట్లు టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోతు రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో రూ.3లక్షలతో వాటర్‌ప్లాంట్, రూ.10లక్షలతో సీసీ రోడ్లు పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర: మండలంలోనిదామెర, ల్యాదెళ్ల, సింగరాజుపల్లి,వెంకటాపూర్, ఓగ్లాపూర్, తక్కళ్లపహాడ్ గ్రామాల్లో శనివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆత్మకూరు ఏఈ ఆపరేషన్స్ తెలిపారు.11 కేవీ లైన్ పనుల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలన్నారు.

నేడు మండల సమావేశం

పరకాల రూరల్: మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశంలో మండలంలోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

రెవెన్యూ డివిజన్‌పై తప్పుడు ప్రచారం

పరకాల: రెవెన్యూ డివిజన్‌పై సీఎం కేసీఆర్ స్పష్టమైన వైఖరి వెల్లడించినప్పటికీ కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దుబాసి వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేపై కావాలనే దుష్ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

గ్యాస్ సమాచారం

శాయంపేట: స్థానిక ఆదిరెడ్డి భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 05వ తేదీలోగా గ్యాస్ బుకింగ్ చేసుకున్నవారందరికి బుధవారం సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు ఏజెన్సీ మేనేజర్ పత్తి శ్రీవేణి తెలిపారు. మరిన్ని వివరాలకు వినియోగదారులు 8520088477, ఆన్‌లైన్ బుకింగ్ కోసం 7718012345 నంబరును సంప్రదించాలన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై డాక్యుమెంటరీ

పరకాల: స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా పరకాల నగర పంచాయతీ పరిధిలో అమలవుతున్న పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై డాక్యుమెంటరీ పూర్తయినట్లు కషనర్ ఇసంపల్లి జోనా తెలిపారు. పట్టణంలో పురపాలిక సేవలపై స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం రెండు రోజుల పాటు పర్యటించి డాక్యుమెంటరీ పూర్తి చేసినట్లు తెలిపారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందంతో సమావేశమైన ఆయన నగరంలో చెత్తసేకరణ, మురికి కాల్వల శుభ్రపర్చడం, తాగునీటి కార్యకలాలపాలపై అవలంభిస్తున్న తీరుతెన్నులు వివరించారు. కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు ఎ.సునీల్ గౌడ్, భరత్‌కుమార్, రాజ్‌కుమార్, ఏఈ బాలకృష్ణ, టెక్నికల్ ఆఫీసర్ గౌతమి, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ బృందంతో సమావేవశమైన కమిషనర్

రైతులను ఆదుకోవాలి

ఆత్మకూరు : ఈఏడాది రైతులు ఎన్నడులేని విధంగా నష్టపోయారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పరకాల రూరల్: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పోచారం గ్రామంలో జరిగింది. ఎస్సై సర్వర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ముంజాల రమేశ్ (40) ఈ నెల 1న పరకాల నుంచి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. గాయపడిన రమేశ్‌ను హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య అరుణ, కుమారుడు అఖిల్, కుమార్తె అఖిల ఉన్నారు. మృతుడి తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లోకల్ వాయిస్

పరిసరాలను పరిశుభ్రం చేయించాలి



పరకాల: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం పేరిటా నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది హడావుడి చేయడం కాదు. ప్రతీ రోజు కాలనీల్లో పర్యటిస్తూ పరిసరాలను పరిశుభ్రం చేయించాలి. ప్రజల ఆరోగ్యంపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే పందులను పట్టణ శివారులోకి తరలించాలి.
–సాదు సర్వేషం , పరకాల

యోగాతో ప్రశాంతత



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పరకాల:యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక రుగ్మతలు దూరమవుతాయని పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపారు. పతంజలి వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా పట్టణంలో శుక్రవారం యోగా గురువు బోగ రఘుపతి ఆధ్వర్యంలో యోగాపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పరకాల :
జి. రవి యాదవ్ (S.R) : 9966782191, జి.కిషన్‌కుమార్ (A.C.O) : 9010223725,
వి. సాను కుమార్ (S.R) : 9160180799, ఇ. ఐలయ్య (అజయ్) (ACM) : 9705933395
టోల్ ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టివిలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
ఎ. రఘు
9505507557

(Dwaraka) https://t.me/telugudailynews



వెండితెర



కాకతీయ (పరకాల):
సప్తగిరి ఎల్ఎల్‌బీ
జయ డీలక్స్ (పరకాల):
జవాన్

రేపు ఉచిత వైద్యశిబిరం

సంగెం: మండలంలోని గవిచర్ల గ్రామంలో సఫల్ భారత్ ఫౌండేషన్ సామాజిక సేవ సంస్థ డాక్టర్ కండగట్ల రోహిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ పారుపెల్లి శారద శ్యామ్‌సుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, నేత్ర పరీక్షలు, స్త్రీ సమస్యలు, జనరల్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళా సంఘాలకు రుణాలు

పరకాల: 19 స్వయ సహాయక గ్రూపులకు రూ.1.26 కోటి రుణాలు మంజూరు చేశామని, రుణాలను ఈనెలలో పంపిణీ చేస్తామని పరకాల ఎస్‌బీఐ మేనేజర్ బి.ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరకాల పట్టణంలోని ఎంపికైన 30 స్వయం సహాయక గ్రూపులకు రూ.96 లక్షలు, అందుకతండా, జడల్‌పేటలోని 15 స్వయం సహాయక గ్రూపులకు రూ.30లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పరకాల ఎస్‌బీఐ పరిధిలో 921 సంఘాలకు రుణాలు అందించామని, వాటిలో 18 శాతం గ్రూపులు రుణాలు చెల్లించలేదన్నారు. రికవరీ చేసేందుకు డీఆర్‌డీఏ సహకారం తీసుకున్నామన్నారు.రుణం పూర్తి చేసిన సంఘాలకు కొత్త రుణాలు అందిస్తామన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

పరకాల రూరల్: గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నడికుడ గ్రామంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు, నేరాల నిర్మూలనకు గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు నేర పరిశోధన సులువు అవుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల పద్మ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ధూరిశెట్టి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పూరిగుడిసె దగ్ధం

సంగెం: మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన చెల్కలపెల్లి వెంకటయ్యకు చెందిన పూరి గుడిసె గురువారం రాత్రి విద్యుదాఘాతంతో కాలిపోయింది. ఈ సంఘటనలో బియ్యం, దుస్తులు, వంట సామగ్రి ఇతర వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. శుక్రవారం గ్రామానికి చెందిన నాయకుడు గన్ను సంపత్ సందర్శించి ఓదార్చారు. బాధితుడికి 25 కిలోల బియ్యం, నగదు అందించారు. కుమారస్వామి, రవీందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిలదీత..

శాయంపేట: మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే గ్రామంలో విద్యుత్ కనెక్షన్‌ను నిలిపివేస్తామని అధికారులు చెప్పడంతో గ్రామస్తులు మండిపడ్డారు. గతంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి డబ్బులు చెల్లించకుండా మళ్లీ కట్టుకోమని చెప్పడం సరికాదం టూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మించుకోవాలని నిర్మించుకోకుంటే విద్యు త్, ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఈఓపీఆర్డీ సరస్వతి, వివిధ శాఖల అధికారులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

గ్రామస్తులకు తెలిపారు. కాని ఇప్పటికే మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికే బిల్లులు చెల్లించలేదు. మళ్లీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎందుకు వచ్చారంటూ మండిపడ్డారు.

విధులను నిర్లక్ష్యం చేయొద్దు

పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర

పరకాల:

విధులను నిర్లక్ష్యం చేయొద్దని పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర సిబ్బందికి సూచించారు. శుక్రవారం పరకాల పోలీసు స్టేషన్ సందర్శించి సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణలో పోలీసులు రాజీపడకుండా పని చేయాలన్నారు.ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పం దించి సమస్యకు పరిష్కారం చూపించాలన్నారు.



సిబ్బంది పనితీరును పరిశీలిస్తున్న ఏసీపీ

కార్యక్రమంలో సీఐ జానీ నర్సింహులు, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, రవీందర్, రవి కిరణ్, సర్వర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

సంగెం: మండలంలోని ఓటర్లు ఓటరు జాబితాను సరిచూసుకోవాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు తుది జాబితా ప్రచురణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆన్‌లైన్ పక్రియ ద్వారా ఓటర్ల గణన పూర్తి చేశామన్నారు. ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల వద్ద ముసాయిదా ఓటర్ల జాబితాను అందుబాటులో ఉందన్నారు. ఓటర్లు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాజ్‌కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు నరహరి, కోటేశ్వర్, శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో సేవా దృక్పథం

సంగెం: ఎన్ఎస్ఎస్‌తో సేవా దృక్పథం అలవడుతుందని ఎంపీపీ బొమ్మల కట్టయ్య అన్నారు. మండలంలోని పల్లారుగూడలో వరంగల్‌లోని ఏవీవీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థులకు శ్రమ విలువ తెలిసి నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భద్రునాయక్, ఏపీఓ శారద, కార్యదర్శి ఖలీల్ కళాశాల ప్రిన్సిపాల్ మీనేశ్వర్‌రావు, ప్రోగాం అధికారి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

ఆత్మకూరు: ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు శుక్రవారం గీసుకొండ తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం న్యాయబద్ధంగా ఉద్యమిస్తున్న తమ నాయకుడిని అరెస్టు చేయడం అన్యాయమని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మాదాసి రాంబాబు, జిల్లా, మండల నాయకులు చింతల రమేశ్, మంద రమేశ్, నాగారం రవి, మాదాసి రాజేశ్ పాల్గొన్నారు.

గుడుంబా అమ్మితే పీడీ కేసులు

ఆత్మకూరు: గుడుంబా తయారీ, అమ్మకాలు జరిపే వారిపై పీడీ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని పరకాల ఎక్సైజ్ సీఐ కె. జగన్నాధరావు హెచ్చరించారు. శుక్రవారం గీసుకొండ మండలంలోని మచ్చాపూర్, కొమ్మాల, విశ్వనాథపురం, నందనాయక్ గ్రామపంచాయతీలతో పాటు వాటి పరిధిలోని పలు తండాల్లో గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు జరిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నందనాయక్‌తండా శివారులో వంద లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశామని, నిందితులపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని మద్యం షాపులను తనిఖీ చేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. దాడుల్లో ఎస్సై రఘు, హెచ్‌సీ లక్ష్మణాచారి, కానిస్టేబుల్ రవి, రమేశ్‌లు పాల్గొన్నారు.



బెల్లం పానకాన్ని పారబోస్తున్న దృశ్యం

మైనార్టీ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

పరకాల: మైనార్టీ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు హైదరాబా ద్ జాకత్ అండ్ చారిట్రబుల్ ట్రస్ట్ ఇన్స్‌పెక్టర్ ఎం.డీ అబ్దుల్ సత్తార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు(బాలురు) ఈనెల 22వ తేదీలోపు ఎండీ ఉమర్ సెల్ నెంబర్ 9866556878 జిల్లా వారిని సంప్రదించాలని కోరారు. పరీక్ష ఈనెల 28న వరంగల్‌లోని సుఫా హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

వ్యక్తిపై కేసు

శాయంపేట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై శుక్రవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రేగొండ మండలం రేపాక నుంచి పెర్రె రాజు ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మండలంలోని కొప్పుల గ్రామంలో పట్టుబడ్డాడు. ఎలాంటి పర్మిట్‌లేకుండా ఇసుక తరలిస్తుండటంతో ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి సీజ్‌చేసి రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేపు ఏఐఎఫ్‌డీవై జిల్లా మహాసభలు

పరకాల: గీసుకొండలో ఆదివారం నిర్వహించే ఏఐఎఫ్‌డీవై జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల పట్టణంలోని అమరధామంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిచారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తక్కలపల్లి బాబురావు, నాయకులు మహేశ్వరం రవీందర్, ఎండీ జానీ, నూరోద్దీన్ పాల్గొన్నారు.

ఆర్‌టీఐకి దరఖాస్తు

పరకాల: నగర పంచాయతీ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధుల వివరాలతో పాటు సిబ్బంది నియామకాల వివరాలు తెలపాలని సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) ద్వారా కోరినట్లు అంబేద్కర్ సేవ సమితి పరకాల అధ్యక్షుడు బొచ్చు చిన్ని కృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న అనుమానంతో సమాచారం హక్కు చట్టం ద్వారా వీటి వివరాలు తెలపాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆనంద్, ఒంటేరు సుధాకర్, బండారి కృష్ణ, నేరేళ్ల మాణిక్యం, జూపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అంశం: సబ్సిడీ విత్తనాలు
పేరు: భైరి మాధవి, ఏఓ శాయంపేట



శాయంపేట:

ప్రశ్న : రబీలో రైతులకు సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందుతున్నాయా.
జవాబు: మండలంలోని ప్రతి రైతుకు సరిపడా సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచాం. ఇప్పిటికే చాలా మంది రైతులు తీసుకెళ్లారు.
ప్రశ్న : రబీలో సబ్సిడీపై రైతులకు ఏ రకమైన విత్తనాలు అందించారు.
జవాబు: సబ్సిడీపై రైతులకు వేరుశనగ, శనగ, పెసర, కందులు అందించాం.
ప్రశ్న : పత్తి పంటను ఎప్పటి వరకు తొలగించాలి.
జవాబు: రైతులు డిసెంబర్31, 2017 వరకే తొలగించాలి. కానీ చాలా మంది రైతులు తొలగించలేదు. ఇప్పటికైన వీలైనంత త్వరలో పత్తిపంటను తొలగించాలి. లేదంటే గులాబీరంగు పురుగు ఉధృతి వచ్చే ఏడాది మరింత పెరిగే ఆస్కారం ఉంది.
ప్రశ్న : ప్రస్తుతం వరిలో వేసే విత్తన రకాలు ఏంటి.
జవాబు: రైతులు ఇప్పటికే ఆర్ఎన్ఆర్, బతుకమ్మ, 1010 రకాల విత్తనాలు, ఆడ,మగ హైబ్రీడ్ విత్తనాలతో వరినార్లు పోసుకున్నారు.
ప్రశ్న : రబీలో సాగయ్యే పంట విస్తీర్ణం వివరాలు.
జవాబు: రబీలో వరి 800 నుంచి వెయ్యి ఎకరాల వరకు, మొక్కజొన్న 600 ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉంది.

(Dwaraka) https://t.me/telugudailynews